




www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 30 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 193 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


హైదరాబాద్ తర్వాత కరీంనగర్‌లో
## తొలి ఎలక్ట్రిక్ బస్సులు



2

హైదరాబాద్‌లో వందల చెరువులు
## ఆక్రమణకు గురయ్యాయి



హైదరాబాద్: (అక్షరంన్యూస్)
మూసీ పునర్జీవం కార్యక్రమంలో నిర్వాసి తులకు పూర్తి అవగాహన కల్పించి పునరావాస చర్యలు చేపడుతున్నామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శాన్ ఫ్రాన్సిస్కోలో తెలుగు కమ్యూనిటీ అండ్ గ్రీట్ సమావేశం ఇవాళ(ఆదివారం) జరిగింది. ఈ సమావేశంలో హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో వందల చెరువులు కనపడకుండా పోయాయని చెప్పారు.చెరువులు పూర్తిగా ఆక్రమణలకు గురికాకుండా ఆపాలనేది తమ ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. మూసీ నదిలో మంచినీరు పారించడం పార్కులు తయారు చేయాలనేది ప్రభుత్వం ఆలోచన అని వివరించారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసించే వారంతా మంచి వాతావరణంలో బతికేలా చూడటమే ప్రభుత్వ ఉద్దేశమని చెప్పుకొచ్చారు. మూసీ నది పరివాహక ప్రాంతంలో కుటుంబాలు ఆరోగ్యంగా జీవించేందుకు ఆ నదిని తీర్చిదిద్దాలనేది ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. కలుషితమైన మూసీ నదిలో జీవించడం ఎవరికి కూడా మంచిది కాదని భట్టి విక్రమార్క అన్నారు.

# మెట్రో రైల్ రెండో దశ పనులకు
# సీఎం రేవంత్ గ్రీన్ సిగ్నల్






హైదరాబాద్: (అక్షరంన్యూస్)
మెట్రో రైల్ రెండో దశ డీపీఆర్‌ల (డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్స్) పురోగతిపై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ శాఖ సీనియర్ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్) ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మెట్రో రెండవ దశ కారిడార్‌ల అలైన్‌మెంట్, ముఖ్యమైన ఫీచర్లు, స్టేషన్?లు మొదలైన వాటిపై సవివరమైన ప్రెజెంటేషన్ ఇచ్చారు. అన్ని కారిడార్‌లకు సంబంధించిన డీపీఆర్‌లకు తుది మెరుగులు దిద్దుతున్నామని, ట్రాఫిక్ అంచనాల విషయంలో హెచ్ఎండీఏ హైదరాబాద్ మెట్రోపాలిటన్ ఏరియాకి సిద్ధం చేస్తున్న కాంప్రహెన్సివ్ మొబిలిటీ ప్లాన్ (సీఎంపీ) ట్రాఫిక్ అధ్యయన నివేదిక కోసం హెచ్ఏఎంఎల్ ఎదురుచూస్తోందని ఎండీ ముఖ్యమంత్రికి తెలియజేశారు. మెట్రో మార్గాలలో ట్రాఫిక్ అంచనాలను సీఎంపీతో క్రాస్- చెక్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. రెండవ దశ మెట్రో కారిడార్‌ల కేంద్ర ప్రభుత్వ అనుమతుల కోసం డీపీఆర్‌లను సమర్పించడానికి ఇది తప్పనిసరి.

గతంలో ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షా సమావేశంలో నిర్ణయించిన ప్రకారం, ఎయిర్‌పోర్ట్ మెట్రో అలైన్‌మెంట్ ఇప్పుడు ఆరాంఘర్, 44వ నెంబర్ జాతీయ రహదారి(బెంగళూరు హైవే)లోని కొత్త హైకోర్టు ప్రాంతం మీదుగా శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకునేలా ఖరారు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వివిధ ప్రత్యామ్నాయాల గురించి లోతైన చర్చల తర్వాత, ముఖ్యమంత్రి మెట్రో రెండో దశ కారిడార్‌ల విస్తృత కాంటూర్‌లను ఆమోదించారు, అవి క్రింది విధంగా ఉన్నాయి:

## మూసీ నిర్వాసితులకు న్యాయం చేస్తాం



హైదరాబాద్: (అక్షరంన్యూస్)
మూసీ నిర్వాసితులకు న్యాయం చేస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. పేదల సొంతింటి కల నెరవేర్చుతామని అన్నారు. సొంతిల్లు లేనివారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇవాళ(ఆదివారం) తెలంగాణ సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబు మీడియా

2లో

## కూల్చివేతలన్నీ హైడ్రాకు ముడిపెట్టవద్దు

హైదరాబాద్: (అక్షరంన్యూస్)
హైదరాబాద్: కూల్చివేతలన్నీ హైడ్రాకు ముడిపెట్టవద్దు అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. సంగారెడ్డి మల్కాపూర్ చెరువులో హైడ్రా ఎలాంటి కూల్చివేతలు చేపట్టలేదని తెలిపారు.
వాటికి హైడ్రాకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈరోజు రంగనాథ్ మీడియాతో మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో హైడ్రాపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సంగారెడ్డిలో హోంగార్డు గాయపడి చనిపోతే... హైడ్రా బలి తీసుకుందనడం సరికాదని అన్నారు. సంగారెడ్డి కూల్చివేతల్లో హోంగార్డ్ చనిపోయింది హైడ్రా వల్ల కాదని రంగనాథ్ చెప్పారు.
మరోవైపు... మూసీ పరివాహక ప్రాంత బాధితుల దగ్గరకు రేపు(సోమవారం) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెళ్లనున్నారు. రేపు 4గంటలకు తెలంగాణ భవన్ నుంచి బయలుదేరి మొదట రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని హైదర్ గూడలో పర్యటించనున్నారు. అనంతరం అత్తాపూర్‌లోని కిషన్ బాగ్ ప్రాంతాల్లోని మూసీ ప్రాజెక్ట్‌లతో నష్టపోతున్న ప్రజలను కలవనున్నారు.






హైదరాబాద్: (అక్షరంన్యూస్)
భాగ్యనగరంలో ఆకాశం ఒక్కసారిగా మేఘావృతం అయింది. దీంతో నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. రాజేంద్రనగర్, అత్తాపూర్, బండ్లగూడలో, గండిపేట, మణికొండ, నార్సింగి, కాటేదాన్ సహా పలు ప్రాంతాల్లో వాన దంచికొడుతోంది. మరికాసేపట్లో నగరంలోని చాలా ప్రాంతాలకు వర్షం విస్తరిస్తుందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. శేరిలింగంపల్లి, మియాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్ సిటీ, ఫిలిం నగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ సహా అనేక ప్రాంతాల్లో ఇప్పటికే భారీ వర్షం కురుస్తోంది. దీంతో ఐటీ కారిడర్‌లో ట్రాఫిక్ స్తంభించింది. వాహనదారులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు.
రెండ్రోజులూ.. రాష్ట్రంలో రాబోయే రెండురోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం చెప్పింది. సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో దక్షిణ ఇంటీరియర్ కర్ణాటక నుంచి గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు ఉన్న ద్రోణి.. తమిళనాడు మీదుగా

2లో

ప్రభుత్వ భూమి అంగుళం కూడా ఆక్రమణకు
## గురి కానివ్వొద్దు



హైదరాబాద్: (అక్షరంన్యూస్)
సామాన్యులకు మేలు జరిగేలా రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేటలోని నల్సార్ యూనివర్సిటీలో ఆదివారం నిర్వహించిన 33 జిల్లాల తహశీల్దార్లతో ముఖాముఖి కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ భూమి అంగుళం కూడా ఆక్రమణకు గురి కాకుండా చూడాలన్నారు. రెవెన్యూ ఉద్యోగులకు ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. “రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తాం. తహశీల్దార్ల బదిలీలపై త్వరలో ఉద్యోగ సంఘాలతో సమీక్షిస్తాం. ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు జోడెడ్లలా పనిచేసి ప్రజలకు ఉత్తమ సేవలందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి. ప్రభుత్వంలోని అన్ని శాఖలకంటే రెవెన్యూ శాఖ ప్రత్యేకమైనది. అన్ని

2లో

## హైదరాబాద్‌లో భారీ వర్షం.. ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్

మొదటిపేజీ తరువాయి

రాయలసీమ వరకు విస్తరించి ఉందని తెలిపింది. ఈ క్రమంలో ఇవాళ పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, వరంగల్, కరీంనగర్, నారాయణపేట, జోగులాంబ గద్వాల, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, ఆసిఫాబాద్, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వివరించింది. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఐఎండీ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## ప్రభుత్వ భూమి అంగుళం కూడా ఆక్రమణకు గురి కానివ్వొద్దు: మంత్రి పొంగులేటి

మొదటిపేజీ తరువాయి

సందర్భాల్లో రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక పాత్ర పోషిస్తారు. రాష్ట్రంలో మొత్తం 972 మంది తహశీల్దార్లు ఉన్నారు.. గ్రామ, మండల స్థాయిలో ఉండే సమస్యలు, ప్రత్యక్షంగా పరోక్షంగా మీరు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేశాం. రెవెన్యూ చట్టాల సవరణకు.. క్షేత్రస్థాయిలో ఉండే సమస్యలపై మీరు ఇచ్చే సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకుంటాం" అని పొంగులేటి తెలిపారు.

## మూసీ నిర్వాసితులకు న్యాయం చేస్తాం

మొదటిపేజీ తరువాయి

సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పేదవారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి శ్రీధర్‌బాబు మాటిచ్చారు.అందరినీ కాపాడుకునే బాధ్యత తమ ప్రభుత్వానిదని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హైదరాబాద్‌ను వరల్డ్ బెస్ట్ సిటీగా మారుస్తామని అన్నారు. పీపీపీ కింద మూసీ ప్రాజెక్ట్ చేపడతామని ప్రకటించారు. మూసీలోకి గోదావరి నీళ్లు తీసుకువస్తామని అన్నారు. మూసీపై లింక్ రోడ్లు నిర్మిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. మూసీ ప్రక్షాళనపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లుగా ఏం చేసింది? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు మొసలికన్నీరు కారుస్తున్నారని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. మల్లన్న సాగర్ నిర్వాసితులకు బీఆర్ఎస్ ఏం చేసింది అని శ్రీధర్‌బాబు ప్రశ్నించారు. గతంలో తాము మల్లన్నసాగర్ దగ్గరకు వెళ్తే అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. పోలీసులతో తమను అరెస్టు చేశారని గుర్తుచేశారు. ఇప్పుడు తాము బీఆర్ఎస్ నేతలను అడ్డుకున్నామా అని మంత్రి శ్రీధర్‌బాబు నిలదీశారు.కొంతమంది అవకాశవాదులు కాంగ్రెస్ నేతలను రెచ్చగొట్టే పనిలో ఉన్నారని మంత్రి శ్రీధర్‌బాబు మండిపడ్డారు. ఎఫ్‌టీఎల్ పరిధిని దాచిపెట్టి విక్రయాలు చేసిన బిల్డర్లపై చర్యలు తీసుకుంటామని శ్రీధర్‌బాబు హెచ్చరించారు. మూసీని పరిరక్షించుకోవాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని.. అందుకోసం చర్యలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు.ఐ

## హైదరాబాద్ తర్వాత కరీంనగర్‌లో తొలి ఎలక్ట్రిక్ బస్సులు: టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్

కరీంనగర్: (అక్షరంన్యూస్)

తెలంగాణలో హైదరాబాద్ తర్వాత ఎలక్ట్రికల్ బస్సులను కరీంనగర్ లో తొలిసారి ప్రారంభించిన్నట్లు టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ అన్నారు. ఆర్టీసీకి ప్రయాణికులే దేవుళ్లు..వారికి సేవలందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. కరీంనగర్ కు మొత్తం 70 ఎలక్ట్రిక్ బస్సులు మంజూరు చేశాం.. మొదట విడతగా 33 బస్సులు ప్రారంభించామన్నారు.కాలుష్య రహిత నగరాలే లక్ష్యంగా ఎలక్ట్రిక్ బస్సులను తీసుకొస్తున్నట్లు సజ్జనార్ తెలిపారు. ఈ ఎలక్ట్రిక్ బస్సుల్లో మొత్తం 41 సీట్లు ఉంటాయి. వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్ కలిగి ఉంది. రాబోయే రోజుల్లో హైదరాబాద్ సిటీ మొత్తం ఎలక్ట్రిక్ వెహికల్స్ నడుపుతామని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు.

## అక్టోబర్ 2న కొత్త రాజకీయ పార్టీ ప్రారంభం: ప్రశాంత్ కిషోర్



పాట్నా: రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ (%ూతీఝంష్ణుత్ ఖఱంష్ట్రశీతీ%) కీలక ప్రకటన చేశారు. అక్టోబర్ 2న బీహార్‌లో కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించనున్నట్లు తెలిపారు. పార్టీ పేరు, నాయకత్వంతో సహా అన్ని వివరాలు ఆ రోజు వెల్లడిస్తానని చెప్పారు. 'జన సురాజ్' పేరుతో బీహార్‌లో పాదయాత్ర చేస్తున్న ప్రశాంత్ కిషోర్ ఆదివారం మీడియాతో మాట్లాడారు. ' అక్టోబరు 2న కొత్త పార్టీ 'జన సూరజ్'తోపాటు నాయకత్వ ప్రకటన గురించి మీరు తెలుసుకుంటారు. నేను నాయకుడిని కాదు. నాయకుడు కావాలని ఎప్పుడూ ఆశించలేదు. అక్టోబర్ 2న ఏర్పాటవుతున్న ఈ పార్టీకి నేనెప్పుడూ నాయకుడిగా ఉండను. ప్రజలు నాయకత్వ పాత్ర పోషించాల్సిన సమయం ఇది' అని అన్నారు.కాగా, 2022 అక్టోబర్ 2న చేపట్టిన 'జన సూరాజ్' పాద యాత్ర మొదటి దశలో భాగంగా బీహార్‌లో 60 శాతం ప్రాంతాలను పూర్తి చేసినట్లు ప్రశాంత్ కిషోర్ తెలిపారు. ఈ యాత్రకు నిర్ణీత రోజులు లేదా కిలోమీటర్ల సంఖ్య లేదన్నారు. ప్రధానంగా మూడు ఉద్దేశాలు నెరవేర్చడం కోసం బీహార్‌లోని ప్రతి మూలకు వెళ్లాలన్నది తన లక్ష్యమని చెప్పారు.మరోవైపు కొత్త పార్టీ ఏర్పాటు తర్వాత కూడా తన పాదయాత్ర ఆగదని ప్రశాంత్ కిషోర్ తెలిపారు. మరో ఏడాది లేదా రెండేళ్ల వరకు ఇది కొనసాగుతుందని స్పష్టం చేశారు. బీహార్ సవాళ్లకు పరిష్కారాలతో రెండో దశ యాత్ర ప్రణాళికను 2025 ఫిబ్రవరి లేదా మార్చిలో వెల్లడిస్తానని అన్నారు.

## ఎయిర్‌పోర్టు మెట్రో అలైన్‌మెంట్ మార్పు.. ఫోర్త్ సిటీ వరకు మెట్రో



హైదరాబాద్: (అక్షరంన్యూస్)

మెట్రో రైలు రెండో దశ డీపీఆర్‌కు తుది మెరుగులు దిద్దారు. మొత్తం 116.2 కిలోమీటర్లలో మెట్రో రెండు దశ నిర్మాణం జరగనుంది. రూ. 32,237 కోట్ల అంచనా వ్యయంతో మెట్రో రైలు రెండో దశ చేపట్టనున్నారు. రెండో దశలో కొత్త ఫ్యూచర్ సిటీకి మెట్రోను ఏర్పాటు చేయనున్నారు. ఎయిర్‌పోర్టు నుంచి స్కిల్ వర్సిటీ వరకు 40 కి.మీ. మేర మెట్రో మార్గాన్ని నిర్మించనున్నారు. ఇటీవలే మెట్రో రైలు రెండో దశ డీపీఆర్‌లపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు.ఆరాంఘర్ బెంగళూరు హైవే కొత్త హైకోర్టు మీదుగా ఎయిర్‌పోర్టుకు మెట్రో ఖరారు చేశారు. కారిడార్ -4లో నాగోల్ శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు 36.6 కిలోమీటర్ల మార్గానికి ఆమోదం తెలిపింది. ఈ కారిడార్‌లో 1.6 కిలోమీటర్ల మేర భూగర్భంలో మెట్రో వెళ్లనుంది. రూ. 8 వేల కోట్ల అంచనా వ్యయంతో ఫోర్త్ సిటీకి మెట్రోను ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం అనుమతుల కోసం త్వరలోనే మెట్రో రెండో దశ డీపీఆర్‌లు పంపనున్నారు.మొదటి దశలో 3 కారిడార్లలో 69 కి.మీ. మేర మెట్రో నడుస్తుంది. రెండో దశలో మరో 6 కారిడార్లలో 116.2 కి.మీ. మేర మెట్రో ప్రయాణించనుంది. రెండో దశ పూర్తయితే మొత్తం 9 కారిడార్లలో 185 కి.మీ. మెట్రో పరుగులు తీయనుంది.

# హెజ్‌బొల్లా ఏం చేయనుంది?

లెబనాన్‌లోని హెజొబొల్లా అగ్రనేత హసన్ నస్రల్లాను ఇజ్రాయెల్ వైమానికదాడుల్లో చంపివేసింది. దీంతో తదుపరి హెజ్‌బొల్లా ఏం చేయనుందన్న దానిపై ప్రపంచం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది.



ఆయుధాలు ఉన్నాయి..గత కొంతకాలంగా హెజ్‌బొల్లాకు చెందిన సీనియర్ కమాండర్లు హతమయ్యారు. అయితే ఏ ప్రభుత్వేతర సంస్థకు లేని ఆయుధాలు వీరి వద్ద ఉన్నాయి. క్షిపణులు, రాకెట్లతో పాటు వేలాదిమంది శిక్షణ పొందిన హెజ్‌బొల్లా ఫైటర్లు ఉన్నారు. నస్రల్లా మరణం అనంతరం స్వల్ప స్థాయిలో రాకెట్లను ఇజ్రాయెల్‌పైకి ప్రయోగిస్తున్నారు. భారీస్థాయిలో ప్రయోగించేందుకు అదును కోసం ఎదురుచూస్తున్నట్టు నిఘా సంస్థలు పేర్కొంటున్నాయి. ఇజ్రాయెల్ దాడులు కూడా అదే స్థాయిలో ఉంటే పరిస్థితులు ఉద్రిక్తంగా మారవచ్చు.

ఇజ్రాయెల్‌కు సంపూర్ణ విజయం కష్టమే..హెజ్‌బొల్లాను పూర్తిగా నిర్మూలించడం ఇజ్రాయెల్‌కు కష్టమే. గతంలో 1978 నుంచి పలుమార్లు లెబనాన్‌పై దాడులు చేసినా , దిగ్బంధించినా పెద్ద ఫలితాలు రాలేదు. ఏడాదిగా హమాస్‌పై పోరు చేస్తున్నా పూర్తిగా తుడిచిపెట్టలేకపోయింది. ఎదురుగా వచ్చే సైన్యంతో పోరాడవచ్చు అయితే గెరిల్లా పోరులో విజయం దాదాపు అసాధ్యం.

ాఇరాన్ అండతో:ాహెజ్‌బొల్లా, హమాస్, హౌతీ... తదితర గ్రూప్‌లకు ఇరాన్ పెద్ద అండగా ఉంది. కానీ ఇజ్రాయెల్‌పై పూర్తిస్థాయిలో యుద్ధం దిగేందుకు ఇరాన్ సంసిద్ధంగా లేదు. ఈ రెండు దేశాలకు ఎలాంటి భౌగోళిక సరిహద్దుల్లేవు. గతంలోనూ ఇరాన్ ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్ల దాడిని అమెరికా సాయంతో ఇజ్రాయెల్ కూల్చివేయగలిగింది. ఒక వేళ ఇరాన్‌తో పోరు తీవ్రమైతే ఇజ్రాయెల్ అణ్వాయుధాలను బయటకు తీసే ప్రమాదముంది. ఇప్పటి వరకు తమ వద్ద ఎలాంటి అణ్వాయుధాలు లేవని టెల్‌అవీవ్ చెబుతున్న విషయం తెలిసిందే. ఇటు ఇరాన్ కూడా అణ్వాయుధాల తయారీకి దగ్గర్లోనే ఉందన్న సమాచారం ఉంది. దీంతో రెండు దేశాలు సంయమనం పాటించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. .భూతల దాడులపై సందిగ్ధం.. వైమానికదాడులతో మంచి ఫలితాలు రాబట్టిన ఇజ్రాయెల్ హెజ్‌బొల్లా స్థావరాలపై భూతల దాడులు చేపట్టే అవకాశముందని కొందరు అంచనా వేస్తున్నారు. అయితే 2006లో ఇలాంటి ప్రయత్నం ఇజ్రాయెల్‌కు ఇబ్బందికర వాతావరణం సృష్టించింది. అందుకే సరిహద్దుల వద్ద మోహరించడం వరకే పరిమితం కావడం, వైమానిక దాడులు కొనసాగించడంపై కేంద్రీకరించవచ్చు.ఐరాస తీర్మానం 1701.. 2006లో ఐరాస తీర్మానం 1701 ప్రకారం ఇజ్రాయెల్ అక్కడ నుంచి దళాలను వెనక్కు తీసుకుంది. హైజొబొల్లా దళాలు లిటానీ నది ఉత్తర భాగానికి వెనక్కు మళ్లారు. తీర్మానాన్ని అనుసరించి ఐరాస ప్రత్యేక శాంతిదళాలు అక్కడ ఉన్నా రెండు వర్గాలు ఉల్లంఘనలకు పాల్పడ్డాయి. ఒక వేళ చర్చలు జరిగితే హెజ్‌బొల్లా లిటానీకి ఉత్తరంగా ఉండాలని దక్షిణప్రాంతాన్ని బఫర్ జోన్‌గా ఉంచాలని ఇజ్రాయెల్ డిమాండ్ చేయవచ్చు.



## హిజ్బొల్లా మరో టాప్ కమాండర్ నబిల్ కౌక్ హతం.. ప్రకటించిన ఇజ్రాయెల్ సైన్యం..!

పశ్చిమాసియాలో భీకర యుద్ధం కొనసాగుతున్నది. మొన్నటి వరకు గాజాపై బాంబుల వర్షం కురిపించిన ఇజ్రాయెల్ తాజాగా.. లెబనాన్‌పై భీకర దాడులకు పాల్పడుతున్నది. హిజ్బొల్లాను అంతమొందించేందుకు ఇజ్రాయెల్ దళాలు ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలో లెబనాన్‌లో విధ్వంసం సృష్టిస్తున్నది. ఇప్పటికే ఆ దేశానికి చెందిన పౌరులు వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది గాయపడ్డారు. దాడుల్లో ఇప్పటికే హెజ్బొల్లా అధినేత నస్రల్లాను ఇజ్రాయెల్ హతమార్చింది.

అలాగే ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ జనరల్ అబ్బాస్ నిల్ఫోరూషన్ సైతం ప్రాణాలు కోల్పోయాడు. నస్రల్లా మరణంతో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీని సురక్షిత ప్రాంతానికి తరలించారు. తాజాగా ఇజ్రాయెల్ మరో కీలక విజయం సాధించింది. హిజ్బొల్లా కమాండ్ నబిల్ కౌక్‌ను హతమార్చినట్లు ఇజ్రాయెల్ సైన్యం ఆదివారం ప్రకటించింది. నబిల్ కౌక్ మరణాన్ని హిజ్బొల్లా ధ్రువీకరించనప్పటికీ.. మద్దతుదారులు సోషల్ మీడియా వేదికగా సంతాప సందేశాలను పోస్ట్ చేస్తున్నారు. శుక్రవారం ఇజ్రాయెల్ జరిపిన భారీ దాడిలో నస్రల్లా ప్రాణాలు కోల్పోయిన మరునాడే నబిల్ కౌక్‌ను సైన్యం హతమార్చింది. నబిల్ ప్రస్తుతం హిజ్బొల్లా సెంట్రల్ కౌన్సిల్ డిప్యూటీ చీఫ్‌గా పని చేస్తున్నట్లు సమాచారం.లోకేశ్ కోసం జగన్‌ను చంపాలని అనుకుంటున్నారా? పోసాని కృష్ణమురళి సంచలన వ్యాఖ్యలు %ూశీఙఅఱ ఖతీఅంష్ట్రఖుఎబతీఝశ్రీఱ% ఎ కొండపైకి వెళ్లడానికి మాజీ సీఎం వైఎస్ జగన్ అఫిడవిట్ ఎందుకు ఇవ్వాలని పోసాని కృష్ణమురళి ప్రశ్నించారు. ఏ ఉద్దేశంతో జగన్‌ను టార్గెట్ చేస్తున్నారని నిలదీశారు. ఓట్ల కోసం ఏ అఫిడవిట్ లేకుండా క్రిస్టియన్, ముస్లింల ఇంటికి వెళ్తారని.. అప్పుడు ఎవరికైనా అఫిడవిట్ ఇచ్చారా? అని చంద్రబాబును ప్రశ్నించారు.

## లోకేశ్ కోసం జగన్‌ను చంపాలని అనుకుంటున్నారా? పోసాని కృష్ణమురళి సంచలన వ్యాఖ్యలు



కొండపైకి వెళ్లడానికి మాజీ సీఎం వైఎస్ జగన్ అఫిడవిట్ ఎందుకు ఇవ్వాలని పోసాని కృష్ణమురళి ప్రశ్నించారు. ఏ ఉద్దేశంతో జగన్‌ను టార్గెట్ చేస్తున్నారని నిలదీశారు. ఓట్ల కోసం ఏ అఫిడవిట్ లేకుండా క్రిస్టియన్, ముస్లింల ఇంటికి వెళ్తారని.. అప్పుడు ఎవరికైనా అఫిడవిట్ ఇచ్చారా? అని చంద్రబాబును ప్రశ్నించారు. తాను ఒక హిందువునని, తాను, తన భార్యతో కలిసి మసీదు, చర్చి అన్నింటికీ వెళ్తామని, మాకు ఎక్కడా అఫిడవిట్ అడగలేదని చెప్పారు.చంద్రబాబు హిందూ ధర్మ పరిరక్షకుడు అని చెప్పుకుంటున్నారని పోసాని కృష్ణమురళి మండిపడ్డారు. అయ్యప్ప మాల వేసుకోవడం వల్ల మందు అమ్మకాలు జరగడం లేదన్న వ్యక్తి.. ధర్మ పరిరక్షుడా అని విమర్శించారు. మతతత్వ పార్టీ బీజేపీతో అనవసరంగా పొత్తు పెట్టుకున్నానని గతంలో చంద్రబాబు ఓ మసీదులో చెప్పాడని గుర్తుచేశారు. మోదీ అంటే కేడీ, కేడీ అంటే మోదీ అని ఎంతో ఘోరంగా తిట్టిన విషయాన్ని ప్రస్తావించారు.చంద్రబాబు లాంటి వ్యక్తి వస్తాడనే అంబేద్కర్ చాలా బలమైన రాజ్యాంగాన్ని రాశాడని పోసాని అన్నారు. అందుకే ఇలాంటి వాళ్ల నుంచి కాస్త స్వేచ్ఛగా బతుకుతున్నామని పేర్కొన్నారు. జగన్ ఏ పాపం చేశాడని.. ఆయన్ను ఎందుకింత హింసిస్తున్నారని ప్రశ్నించారు. నీ కొడుకు నారా లోకేశ్ భవిష్యత్తు కోసం జగన్‌ను నాశనం చేయాలని చూస్తున్నారా.. చంపాలని అనుకుటున్నారా? అని నిలదీశారు.చంద్రబాబు తిరుమలను నాశనం చేయడానికి చూస్తున్నారని పోసాని కృష్ణమురళి విమర్శించారు. ఈ విషయాన్ని భక్తులు తెలుసుకోవాలని సూచించారు. దేవుడిని నమ్మండి.. మోసపూరిత కుట్రలను కాదని అన్నారు. చంద్రబాబు దేవుడి కంటే అతీతుడా అని ప్రశ్నించారు. తిరుమలకు రావద్దనడానికి చంద్రబాబు ఎవరని పోసాని నిలదీశారు. జగన్‌ది గ్రేట్ పాలిటిక్స్, చంద్రబాబుది డర్టీ పాలిటిక్స్ అని విమర్శించారు.

# సంపాదకీయం

## జర జాగ్రత్త... రేవంత్

తెలంగాణలో ప్రధాన ప్రతిపక్షమైన భారత రాష్ట్ర సమితి ఇటీవలి కాలంలో దూకుడు పెంచింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కూడా గడవక ముందే బీఆర్ఎస్ నాయకులు స్పీడు పెంచడానికి కారణం లేకపోలేదు. పది మాసాల క్రితం జరిగిన ఎన్నికల్లో అనూహ్య ఓటమితోపాటు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తుంటి ఎముక విరిగి విశ్రాంతి తీసుకోవాల్సి రావడం, ఆయన కుమార్తె కవిత ఢిల్లీ లిక్కర్ కేసులో జైలుకు వెళ్లాల్సి రావడం వంటి వరుస పరిణామాలతోపాటు లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోవడంతో బీఆర్ఎస్ భవితవ్యంపై నీలి మేఘాలు కమ్ముకున్నాయి. దీనికి తోడు పార్టీ తరఫున గెలిచిన కొంతమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరడం కూడా ఆ పార్టీని కుంగదీసింది. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కొన్ని వ్యూహాత్మక తప్పిదాల వల్ల భారత రాష్ట్ర సమితి ముఖ్య నాయకులు కేటీఆర్, హరీశ్‌రావు ఇటీవలి కాలంలో దూకుడు పెంచి రేవంత్‌రెడ్డి సర్కార్‌పై విరుచుకుపడుతున్నారు. భవిష్యత్తుపై ఆ పార్టీ నాయకుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. దీంతో కాంగ్రెస్‌లో చేరడానికి సిద్ధపడిన మరింత మంది ఎమ్మెల్యేలు ప్రస్తుతానికి వెనక్కి తగ్గారు. ప్రజలకు కనపడకుండా, వినపడకుండా ఫాంహౌస్‌కే పరిమితమైన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, రాజకీయ వ్యూహాలకు పదునుపెట్టడం మొదలెట్టారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై న్యాయ పోరాటం చేసి వారిని అనర్హులుగా ప్రకటింపజేసి ఉప ఎన్నికలు వచ్చేలా కేటీఆర్, హరీశ్‌రావు వ్యూహరచన చేయగా, కేసీఆర్ వారిని వారిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులు బీఆర్ఎస్‌కు అనుకూలంగా మారడానికి మరికొంత సమయం పడుతుంది. కనుక ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీయే మళ్లీ గెలుస్తుందని కేసీఆర్ అభిప్రాయపడుతున్నట్టు తెలిసింది. ఈ కారణంగా ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటింపచేయడంలో తొందరపడవద్దని, న్యాయ స్థానంలో వెంటనే తీర్పు రాకుండా కొంత సమయం తీసుకోవాలని కేసీఆర్ సూచించినట్టు చెబుతున్నారు. ఉప ఎన్నికలు అంటూ వస్తే వచ్చే ఏడాది జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని కేటీఆర్, హరీశ్‌రావుకు ఆయన సూచించినట్టు తెలిసింది. ఉప ఎన్నికలు వచ్చే లోపు ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకతను పెంచే దిశగా దాడిని ఉధృతం చేయాలని కూడా కేసీఆర్ దిశానిర్దేశం చేస్తున్నారు. పార్టీ ఫిరాయింపులకు సంబంధించి తెరవెనుక కూడా కొంత రాజకీయం చోటుచేసుకున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది.

కళ తప్పిన 'కమలం'.. నిజానికి భారత రాష్ట్ర సమితి ఇంత త్వరగా కోలుకుంటుందని ఎవరూ ఊహించలేదు. లోక్‌సభ ఎన్నికల వరకు జోరుమీదున్న భారతీయ జనతా పార్టీ ప్రస్తుతం ఎందుకో నెమ్మదించింది. రాష్ట్రం నుంచి కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కేంద్ర మంత్రులుగా ఉన్నప్పటికీ ఆ పార్టీ కార్యక్రమాలు మందగించాయి. పార్టీ అధ్యక్షుడి మార్పు విషయమై కూడా బీజేపీ అధినాయకత్వం నిర్ణయం తీసుకోలేకపోతోంది. దీంతో రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఎదగాలని భావించిన బీజేపీ ఇప్పుడు వెనుకబడింది. అదే సమయంలో భారత రాష్ట్ర సమితి స్పీడ్ పెంచింది. మరో నెలలో హర్యానా, రెండు నెలల్లో మహారాష్ట్ర, ఝార?ండ్‌లలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల ఫలితాలు బీజేపీకి అనుకూలంగా రాని పక్షంలో ఆ ప్రభావం తెలంగాణ రాష్ట్రంలో పార్టీపై పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే వచ్చే ఏడాది ప్రారంభం నుంచి వేగం పెంచాలని కేసీఆర్ నిర్ణయించుకున్నారు. ఈ కారణంగానే కేటీఆర్, హరీశ్‌రావు నోటికి పదును పెడుతున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ చోటుచేసుకుంటున్న పరిణామాలు ప్రతిపక్షానికి ఊతమిస్తున్నాయి.

కాంగ్రెస్‌లో తగ్గిన జోష్... రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన నాటి జోష్ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కనిపించడం లేదు. మంత్రులు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం తీసుకున్న నిర్ణయం కారణంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పార్టీలో, ప్రభుత్వంలో పట్టుచిక్కడం లేదు. ఇదే సమయంలో మంత్రులపై అజమాయిషీ చేయలేని పరిస్థితిలోనూ ఆయన ఉన్నారు. అధిష్ఠానం జోక్యం ఎక్కువ కావడంతో ముఖ్యమంత్రి స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ హైదరాబాద్‌లోనే మకాం చేస్తున్నారు. ఆమె ఇక్కడ ఎందుకు ఉంటున్నారో తెలియదుగానీ ఆమెపై కొన్ని ఆరోపణలు కూడా వస్తున్నాయి. మరోవైపు ఎన్నికల వ్యూహకర్తగా వ్యవహరించిన సునీల్ కనుగోలు కూడా ప్రభుత్వ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. గత అనుభవాల నుంచి కాంగ్రెస్ అధిష్ఠానం గుణపాఠం నేర్చుకున్నట్టుగా లేదు. చీటికి మాటికీ ముఖ్యమంత్రిని ఢిల్లీకి పిలిపించుకొని తమ చుట్టూ తిప్పుకొంటున్నారు. ఇందిరాగాంధీ హయాంలో పరిస్థితులు ఇలా ఉండేవి కావు. కీలక అంశాలపై నిర్ణయాలు తీసుకొనే ముందు అధిష్ఠానం తరఫున దూతలు ఆయా రాష్ట్రాలకు వెళ్లి అభిప్రాయ సేకరణ జరిపేవారు. ముఖ్యమంత్రులను మార్చాలనుకున్నప్పుడు కూడా అధిష్ఠానం నుంచి దూతలు వచ్చేవారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ అధిష్ఠానం తరఫున దూతగా జీకే మూపనార్ వస్తున్నారంటే ముఖ్యమంత్రుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేవి. ఇప్పుడు ఇందుకు విరుద్ధంగా పీసీసీ అధ్యక్షుడిని ఎంపిక చేయాలన్నా, మంత్రివర్గ విస్తరణకు అనుమతులు కావాలన్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డిని ఢిల్లీకి పిలిపించుకొని రోజుల తరబడి కూర్చోబెట్టుకుంటున్నారు. దీంతో 1983కి ముందు పరిస్థితులు పునరావృతం అవుతున్నాయన్న భావన ప్రజల్లో ఏర్పడుతోంది. కాంగ్రెస్ అధిష్ఠానం జోక్యం పెరిగిపోవడం వల్లనే 1982లో ఎన్టీఆర్ 'తెలుగు వాడి ఆత్మగౌరవం' అన్న నినాదం అందుకొని తెలుగుదేశం పార్టీని ప్రారంభించారు. నిజానికి ఇప్పుడు కాంగ్రెస్ అధిష్ఠానం ప్రముఖులు అని చెప్పుకొంటున్న వారికి ఢిల్లీలో పెద్దగా పని లేదు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్‌ప్రదేశ్ మినహా మరే రాష్ట్రంలోనూ పార్టీ అధికారంలో లేదు. అలాంటప్పుడు ఢిల్లీలో కూర్చొని ముఖ్యమంత్రులను పిలిపించుకొనే బదులు ఆయా రాష్ట్రాలకు వారే వెళ్లవచ్చు కదా అన్న అభిప్రాయం ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ అధిష్ఠానం ఆయనకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. ఫలితంగా అప్పట్లో అసంతృప్త స్వరాలు వినిపించేవి కావు. పార్టీపైనా, ప్రభుత్వం పైనా రాజశేఖర రెడ్డికి పూర్తి పట్టు ఉండేది. కేంద్రంలో అధికారంలో ఉండి కూడా కాంగ్రెస్ అధిష్ఠానం రాజశేఖర రెడ్డికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది. ఇప్పుడు ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉంది. అయినా, ఏ రాష్ట్రంలోనైనా రాష్ట్ర నాయకుల రెక్కల కష్టంతో అధికారంలోకి వస్తే ఆ ప్రభుత్వంపై ఢిల్లీ పెద్దలు పెత్తనం చేయాలనుకుంటున్నారు. ఈ కారణంగా భవిష్యత్తులో తెలంగాణలో కాంగ్రెస్ బలహీనపడితే అందుకు పార్టీ అధిష్ఠానం కూడా బాధ్యత తీసుకోవలసి ఉంటుంది.

మంత్రులే ముఖ్యమంత్రుల్లా... మంత్రులకు తమ శాఖల వ్యవహారాల్లో స్వేచ్ఛ ఉండాలి కానీ అది అపరిమితం కాకూడదు. మంత్రులకు కేటాయించిన శాఖలకు సంబంధించిన అంశాలలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకోలేని పరిస్థితి కల్పిస్తే ఎలా? కేసీఆర్ హయాంలో మంత్రులకు స్వేచ్ఛ ఉండేది కాదన్న విమర్శ ఉన్నప్పటికీ... ఇతర మంత్రిత్వ శాఖలపై అజమాయిషీ చేసే అధికారం ముఖ్యమంత్రికి లేకుండా చేయడం ఏమిటి? ఈ కారణంగా ఇప్పుడు తెలంగాణలో పలువురు మంత్రులు తామూ ముఖ్యమంత్రులమే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఉదాహరణకు వైద్య ఆరోగ్య శాఖ పనితీరు అధ్వానంగా ఉంది. ప్రభుత్వ ఆస్పత్రుల పనితీరు గతంతో పోల్చితే ఇప్పుడు బాగోలేదన్న అభిప్రాయం ఉంది. అలాగే, విద్యుత్ శాఖ పనితీరుపై కూడా ప్రజల్లో అసంతృప్తి నెలకొంటోంది. అయినా ఆయా శాఖల పనితీరును సమీక్షించి మెరుగుపరిచే స్వేచ్ఛ ముఖ్యమంత్రికి లేని పరిస్థితి. దీనికి తోడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా కొన్ని సందర్భాలలో తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటున్నారు. ప్రజలను దృష్టిలో ఉంచుకొని మాత్రమే ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలి. వ్యక్తులను దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకుంటే రాజకీయంగా నష్టమే జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏం జరిగిందో చూశాం. ప్రతిపక్ష నేత చంద్రబాబు టార్గెట్‌గానే ఆయన నిర్ణయాలు ఉండేవి. తాను జైలు జీవితం గడపడానికి కారణమని భావించి చంద్రబాబును కూడా జైలుకు పంపాలని జగన్‌రెడ్డి తపించారు. చివరికి తన కోరిక నెరవేర్చుకున్నారు. దానివల్ల ఆయన సాధించింది ఏమీ లేకపోగా ఎన్నికల్లో దారుణ పరాభవాన్ని మూటగట్టుకున్నారు. 11 సీట్లకే పరిమితం అయ్యారు. తెలంగాణలో కూడా కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డిని టార్గెట్ చేసుకున్నారు. అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై కోపంతో వేధించారు. ఫలితంగా తెలంగాణలో ఒక వర్గం ఓటర్లను దూరం చేసుకున్నారు. ఓటుకు నోటు కేసులో రేవంత్‌రెడ్డిని జైలుకు పంపి తన అహాన్ని సంతృప్తిపరచుకొని ఉండవచ్చునుగానీ ఏకును మేకుగా తయారు చేస్తున్నానని మరచిపోయారు. ఆనాటి వేధింపులతో రాటుదేలిన రేవంత్‌రెడ్డి ఏకంగా ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారు. అప్పట్లో కేసీఆర్ అతిగా వ్యవహరించి ఉండకపోతే రేవంత్‌రెడ్డి ఈ స్థాయికి ఎదగడానికి మరికొంత సమయం పట్టేదేమో? ఇది గతం! ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్‌రెడ్డి కూడా గత చేదు అనుభవాలను మరచిపోలేక పోతున్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు ఇల్లు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి..

## తల్లాడ మండల సిపిఎం పార్టీ



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 29 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం రెడ్డిగూడెం శాఖ మహాసభ కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రాంగణంలో నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తానన్న ఆరు పథకాలను వెంటనే అమలు చేయాలని మరియు రేషన్ కార్డులు ఇల్లు ఇళ్ల స్థలాలు పెన్షన్లు వెంటనే పంపిణీ చేయాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు దాటినా కానీ ఇంతవరకు రేషన్ కార్డులు లేకపోవడం మరియు పెన్షన్లు 4000 కు పెంచుతానని అమలు చేయకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు ఆరు పథకాలు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఆరు పథకాలను వెంటనే అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని ఆయన కోరారు లేని పక్షంలో ప్రజల పక్షాన సిపిఎం పార్టీ పోరాటాలకు సిద్ధం కావాల్సి వస్తుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి, మండల కార్యదర్శి అయినల రామలింగేశ్వర రావు, మండల కమిటీ సభ్యులు సత్తెనపల్లి నరేష్, షేక్ నన్నేసాహెబ్, రాజ బోయిన సైదులు, కోటగిరి నవీన్, తల్లపురెడ్డి రమణారెడ్డి, దూళ్ళ వీరయ్య, వంశీ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# మతం పేరుతో చిచ్చు పెడుతున్న బీజేపీ...

## ఘనంగా 50 వ డివిజన్ పార్టీ శాఖ మహాసభలు...




**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 29 (అక్షరంన్యూస్)**

భారత దేశంలో మూడోవ సారి బిజెపి అధికారంలోకి రావడంతో మతల మధ్య చిచ్చు పెట్టడం వల్ల మతోన్మాదం పెరిగి దేశ అంతా అల్లకల్లోలం అవుతుంది అని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం 50వ డివిజన్ చెరువు కట్ట బజార్ లో జరిగిన 50వ డివిజన్ సిపిఎం పార్టీ శాఖ మహాసభలు ఘనంగా ప్రారంభమయ్యాయి.. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకుడు భూక్యా సక్రు జెండా ఆవిష్కరించారు. ఈ మహాసభలో పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ సిద్ధాంతము ప్రకారము మతాలు మధ్య రాజకీయ చిచ్చు పెట్టి దేశంలో అశాంతి వుండే విధంగా ఆర్ ఎస్ ఎస్ ప్రయత్నం చేస్తుంది అని ఆరోపించారు. బీజేపీ , ఆర్ ఎస్ ఎస్ ఈ రెండు కవలు పిల్లలు అని, ఆర్ ఎస్ ఎస్ ఆదేశాలు మేరకు మైనార్టీలపైబిజెపి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా దాడులు చేయిస్తున్నారు అని ఆరోపించారు. బిజెపి దేశంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం విపరీతంగా పెరిగింది అని ఆందోళన వ్యక్తం చేశారు. మనిషి ఏమి తినాలో, ఏ బట్టలు వేసుకోవాలో బిజెపి నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది అన్నారు. హిందువులు పేరుతో మత రాజకీయాలు చేస్తూ హిందువులపై అదనపు ఆర్థిక భారాలు మోపడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రతి ఎన్నికల సమయంలో భావోద్వేగాలను రెచ్చగొట్టే పనిలో బిజెపి నేతలు వున్నారు అని విమర్శించారు. ఒక పక్క నూతన ఆర్థిక విధానాలతో దేశంలో సంక్షోభం ఏర్పడింది అని, మరోవైపు ప్రజలు ఉద్యమాల్లోకి రాకుండా మతాన్ని ముందుకు తెచ్చి దేశ ప్రజలతో బిజెపి నేతలు ఆటలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రాబోయే కాలంలో బీజేపీ కి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను మరింతగా తీసుకుని వెళ్ళాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు టి విష్ణు వర్ధన్, ఖమ్మం టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్,నగర నాయకులు భుక్యా ఉపేంద్ర , ఫకీరు సాహిబ్, బి ముత్తయ్య, రామారావు, మల్లికార్జున్ రెడ్డి, రాజేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. నూతన శాఖ కార్యదర్శులు గా తిరిగి ఏటా రాజేష్, బి సాగర్ ఎన్నికయ్యారు

# వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేద పాఠశాలకు ఐరన్ టేబుల్ బహుకరణ..




**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 29 (అక్షరంన్యూస్)**

వైరా లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో పుతుంబాక ఇంద్రాణి వేద పాట శాలకు ఐరన్ టేబుల్ ను బహుకరించారుఅనంతరం వేదపాఠశాల లో వేద పాఠశాల ఆచార్యదంపతులకు కు లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వర రావు గడియారం బహుకరించి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో సెక్రటరీ అబ్బురి ారమేష్ చింతో జు నాగేశ్వరరావు చింతోజు సీత హనుమాయమ్మ చెరుకూరి శ్రీనివాసరావు వేద పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# జోనల్ స్థాయి క్రీడా పోటీలలో వైరా వాణి వివేకనంద విద్యార్థుల ప్రతిభ..



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 29 (అక్షరంన్యూస్)**

జోనల్ స్థాయి క్రీడా పోటీలలో వాణి వివేకానంద విద్యాలయం విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈనెల 24 25వ తేదీన నాలుగు మండలాల( తల్లాడ ,ఏన్కూర్, వైరా, కొనిజర్ల) జోనల్ స్థాయి పోటీలు తల్లాడ మండల పరిధిలోని పినపాక డాన్ బాస్కో పాఠశాలలో నిర్వహించారు. ఈ క్రీడా పోటీలలో వాణి వివేకానంద విద్యార్థులు బండారు మహేంద్ర, పలగాని కారుణ్య,తాత సత్యసాయి, వంశీకృష్ణ జోనల్ స్థాయి అథ్లెటిక్స్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుపొందారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరావు మరియు ప్రిన్సిపాల్ వాణి మాట్లాడుతూ తమ విద్యాలయంలో చదువుకున్న విద్యార్థులు చదువుతోపాటు అన్ని పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని ఈ మధ్యకాలంలో జరిగిన పదవ తరగతి ఫలితాల్లో నియోజకవర్గ స్థాయిలో తమ పాఠశాలలో ఇద్దరికీ10/10 జిపిఏ రావడం మరియు నియోజకవర్గ స్థాయి క్విజ్ కాంపిటీషన్లో కూడా మా పాఠశాల కే మొదటి బహుమతి రావడం క్రీడా పోటీలలో కూడా మా పాఠశాలకి ఉత్తమ బహుమతులు రావడం మాకు ఎంతో గర్వకారణం అని ఇలా మా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మరింత ఉన్నత స్థాయిలోకి వస్తారని ఆశిస్తూ ఉన్నామని వారు తెలిపారు. బహుమతులు సాధించిన విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కన్వీనర్ గింజుపల్లి జనార్ధన్, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీ పరిధిలో పేద, మధ్యతరగతి ప్రజలకు మోడల్ కాలనీ నిర్మాణం చేయాలి..

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు



**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 29 (అక్షరంన్యూస్)**

వైరా మున్సిపాలిటీ పరిధిలో పేద మధ్యతరగతి ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం మోడల్ కాలనీ నిర్మాణం చేయాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.ఆదివారం వైరా బ్రహ్మణపల్లి సిపిఎం మహాసభలో రాంబాబు మాట్లాడుతూ వైరా లో గత పది సంవత్సరాలుగా పేదలకు మధ్యతరగతి వర్గాల ప్రజలకు ప్రభుత్వం గృహ నిర్మాణ పథకం మంజూరు లేదని పెరిగిన భూముల ధరలో పేద మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఇండ్ల స్థలాలు కొనుగోలు చేసే ఆర్థిక పరిస్థితి లేదని అందుకే రాష్ట్ర ప్రభుత్వం వైరా మున్సిపాలిటీ పరిధిలో మోడల్ కాలనీ నిర్మాణం చేసి ఒకే ఇంట్లో ఒకటి కంటే ఎక్కువ కుటుంబాలు నివాసం ఉంటున్న వారికి, అద్దె గృహాల్లో నివాసం ఉంటున్న వారికి కేటాయించాలని అద్దెలు చెల్లించలేక అనేక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు, వైరా రింగ్ రోడ్డు నుంచి తల్లాడ వైపు జాతీయ రహదారి రెండు వైపులా డ్రైనేజీ నిర్మాణం చేయాలి అని డిమాండ్ చేశారు, మహా సభలు సందర్భంగా సిపిఎం సినీయర్ నాయకులు వేల్పుల రాములు జెండా ఆవిష్కరణ చేశారు, మహాసభలో అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో, సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ పట్టణ కమిటీ సభ్యులు కొంగర సుధాకర్ పైడిపల్లి సాంబశివరావు,చిట్టోజ్ నాగేశ్వరరావు, ఏలూరి ప్రభాకరరావు, కొంగర నాగేశ్వరరావు చావా కళావతి గుత్తా వాసు తదితరులు పాల్గొన్నారు, సిపిఎం శాఖ కార్యదర్శి గా పైడిపల్లి సాంబశివరావు ఎన్నికయ్యారు.



## గ్రామ పంచాయతీల నిర్వహణకు ఆర్థిక ఇబ్బందులు...



**మహబూబాబాద్ /గార్ల /సెప్టెంబర్ 29/అక్షరం న్యూస్...**

గ్రామ పంచాయతీలను నిధుల కొరత వేధిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని నెలలుగా పంచాయతీలకు నిధులు విడుదల చేయకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతోంది. ముఖ్యంగా ఆదాయ వనరులు అంతగా లేని చిన్న పంచాయతీల్లో కనీసం కార్మికులకు వేతనాలు చెల్లించలేని పరిస్థితి. గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛదనం- పచ్చదనం, త్వరలో నిర్వహించే బతుకమ్మ, దసరా పండగ సంబరాలకు నిధుల లేమి సమస్యగా మారనుందని పంచాయతీ కార్యదర్శులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వం ఫిబ్రవరి 2న ప్రత్యేకాధికారులను నియమించింది. నిధుల లేమి, సిబ్బంది జీతాల చెల్లింపుల్లో జాప్యం కారణంగా పంచాయతీ పాలన గాడితప్పుతోంది. గ్రామాల్లో పారిశుద్ధ్యం, మురుగు కాలువల్లో పూడికతీత, విద్యుత్తు దీపాల ఏర్పాటు, తాగునీటి పైప్‌లైన్‌ల లీకేజీలు, ట్రాక్టర్లకు డిజిల్ కొరత ఇలా.. అనేక సమస్యలు రాజ్యమేలుతున్నా పట్టించుకునే వారు కరవయ్యారు. ప్రత్యేకాధికారులు సైతం చేసేదేమీ లేక పంచాయతీలను పెద్దగా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఏడాది జనవరిలో కేంద్ర ప్రభుత్వం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు కొద్దిమేర గ్రామ పంచాయతీ ఖాతాల్లో జమయ్యాయి. వాటితో పంచాయతీ కార్యదర్శులు కొన్ని నెలలుగా నెట్టుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన ఎస్‌ఎఫ్‌సీ (స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్) నిధులు సైతం గత కొన్ని నెలలుగా విడుదల కాలేదు. గతంలో సర్పంచులు గ్రామాల్లో చేసిన పనులకు సైతం బిల్లులు చెల్లించాల్సి ఉంది. బ్లీచింగ్, వీధిలైట్లు, చేతిపంపుల సామగ్రి కొనుగోలు, పంచాయతీ నిర్వహణ ఖర్చులు ఇవ్వాల్సి ఉంది. ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవడంతో ప్రత్యేకాధికారులు పంచాయతీ పాలనను పెద్దగా పట్టించుకోవడం లేదు. దీంతో పూర్తిస్థాయిలో బాధ్యతలు పంచాయతీ కార్యదర్శులపై పడటంతో వారు అప్పులు చేసి పనులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

# రోషమ్మకునివాళులర్పించిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు..



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 29 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు మాతృమూర్తి గోవిందు రోశమ్మ ఇటీవల నారోగ్యంతో మృతి చెందారు.. ఆదివారం ఆమె దశదిన కార్యక్రమం అన్నారుగూడెం వారి స్వగృహంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తల్లాడ మండలం మాజీ ఎంపీపీ,బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు దొడ్డ శ్రీనివాసరావు హాజరై రోషమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రెడ్డెం వీరమోహన రెడ్డి, దుగ్గిదేవర వెంకటలాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతేపల్లి భాస్కరరావు, నాయకులు బద్దం కోటిరెడ్డి,వజ్రాల రామిరెడ్డి,తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,దొబ్బల శ్రీనివాసరావు, వనిగండ్ల అశోక్, దొడ్డ చిన్న శ్రీనివాసరావు, సుంకర రోశయ్య, యండ్రాతి రామారావు, షేక్ బాబు తదితరులు ఉన్నారు.

## కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీ సర్కార్

# సిపిఎం మండల కార్యదర్శి




**గంగాపురం మహేందర్ జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) సెప్టెంబర్ 29 :**

సంక్షేమ పథకాలను విస్మరిస్తూ కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఊడిగం చేస్తుందని సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ విమర్శించారు.

ఆదివారం సిపిఐ(ఎం) గబ్బెట గ్రామ శాఖా మహాసభ ఇంజ వెంకటస్వామి అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. మహాసభ ప్రారంభానికి ముందు సిపిఎం జెండాను సిపిఎం సీనియర్ నాయకులు పోష బోయిన అంజయ్య ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ స్విస్ బ్యాంకు లో ఉన్న నల్లధనాన్ని బయటకి తెచ్చి జనధన్ ఖాతాలలో 15 లక్షలు వేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. నల్లధనం రాకపోగా ప్రభుత్వ రంగ బ్యాంకులకు కుచ్చుటోపి పెట్టి దేశం నుండి అనేకమంది పెద్దలు పారిపోయారని చెప్పారు. ధరలు విపరీతంగా పెరుగుతున్న అరికట్టడంలో కేంద్రం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. భారత ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటి విక్రయిస్తున్నారని ఆరోపించారు.

ఉండడానికి ఇల్లు లేక, చేసుకోవడానికి చేతినిండా పనులు దొరక్క అద్దె ఇళ్ళలో ఉంటూ అనేక అవమానాలు భరిస్తున్నారని అన్నారు. ప్రతి పౌరుడికి తినడానికి తిండి కట్టుకోవడానికి బట్ట ఉండడానికి ఇల్లు కల్పించాలనే భారత రాజ్యాంగ స్ఫూర్తిని పాలక ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు దాటుతున్న పేదోడు సొంతింటి కల గానే మిగిలిపోతుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో అతి ముఖ్యమైన గ్యారంటీ సొంత ఇంటి స్థలం ఉన్నవారికి 5 లక్షల రూపాయలు ఇస్తామన్న హామీ నేటికీ అమలు కావడం లేదన్నారు. రేషన్ కార్డు లేక అనేక మంది కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నాయని వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయడానికి మార్గదర్శకాలు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఇంజ వెంకటస్వామి, వంగ సత్తిరెడ్డి , పోష బోయిన అంజయ్య, ముక్కెర తిరుపతి, జిట్టబోయిన సోమన్న, ముక్కెర సోమన్న, కొండెబోయిన కనకరాజు,పోష బోయిన అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వురిమళ్ల ఫౌండేషన్ వార్షికోత్సవం సమ్మెట ఉమాదేవికి 'భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం..



## స్మారక పురస్కారం ప్రదానోత్సవం... కథల, కవితల పోటీల విజేతలకు బహువుతులు అందజేత..

**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 29 (అక్షరంన్యూస్)**

ప్రముఖ సాహితీ సంస్థ వురిమళ్ల ఫౌండేషన్ 6వ వార్షికోత్సవం ఖమ్మంలోని మంచికంటి మీటింగ్ హాల్‌లో ఆదివారం వైభవంగా జరిగింది. ప్రతి ఏటా ఉమ్మడి ఖమ్మంలోని లబ్ధిప్రతిష్టుట్కలెన కవులుకు, రచయితలకు అందిస్తున్న 'భోగోజు సముద్రమ్మం-పురుషోత్తం' స్మారక పురస్కారాన్ని ఈ ఏడాది ప్రముఖ రచయిత సమ్మెట ఉమాదేవికి వార్షికోత్సవ సభలో అందచేశారు. అనంతరం జాతీయ స్థాయిలో నిర్వహించిన వురిమళ్ల శ్రీరాములు స్మారక కథల, వురిమళ్ల పద్మక స్మారక కవితల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నగదు బహువుతులు అందచేసి సన్మానించారు. తొలుత వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు వురిమళ్ల సునంద అధ్యక్షతన జరిగిన సభలో కథల, కవితల సంకలనాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రముఖ రచయిత శ్రీకంఠ స్ఫూర్తి మాట్లాడుతూ ప్రతి ఏటా పోటీలు నిర్వహించి విజేతలకు బహువుతులతో పాటు వారి కథలు, కవితలన్నింటిని పుస్తకంగా మలిచి కానుకగా అందజేయడం అభినందనీయువున్నారు. ప్రతి కవి తన చుట్టూ ఉన్న సమాజాన్ని పరిశీలిస్తే అనేక కథలు, కవితలు పుట్టుకొస్తాయున్నారు. ఈ ఏడాది అద్భుతైమెన కథలు వచ్చాయున్నారు. అన్నీ సామాజిక మార్పును కోరుకునేవే ఉన్నాయున్నారు. ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ వురిమళ్ల సునంద చేస్తున్న సాహిత్య సేవను కొనియాడారు. సాహితీ కిరణం మాసపత్రిక ఎడిటర్ పొత్తూరి సుబ్బారావు మాట్లాడుతూ వురిమళ్ల సునంద తను రాయడమే కాదు అటు పిల్లలతోనూ, ఇటు వర్ధమాన రచయితలతోనూ రాయిస్తుండడం అభినందనీయువున్నారు. ఈ సందర్భంగా కవిత, కథల పోటీల విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ సాహితీ మాసపత్రిక 'ప్రస్థానం' ఎడిటర్ సత్యాజీ మాట్లాడుతూ వురిమళ్ల సునంద తన తాత వురిమళ్ల శ్రీరాములు, చెల్లెలు వురిమళ్ల పద్మజ పేరుతో పోటీలు నిర్వహించి బహువుతులు అందజేయడం అభినందనీయువున్నారు. ఖమ్మం సాహిత్యానికి పెద్ద గుమ్మవుని, ఇక్కడి సాహితీ సంస్థలు ఎనలేని సాహితీ సేవ చేస్తున్నాయని, అందులో వురిమళ్ల ఫౌండేషన్ ముందుందని కొనియాడారు. ప్రతి ఏటా ఇచ్చే భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం' స్మారక పురస్కారం ఈ ఏడాది సమ్మెట ఉమాదేవికి ఇవ్వడం సరైన నిర్ణయువున్నారు. ఈ మేరకు విజేతలను, పురస్కార గ్రహీతలను అభినందించారు. వురిమళ్ల ఫౌండేషన్ వెలువరించిన పుస్తకాన్ని అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం సమీక్షించారు. అనంతరం కవులను సన్మానించారు. ఈ సందర్భంగా విజేతైలెన కవులంతా తమ స్పందనను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకుల్లో ఒకైరెన భోగోజు ఉపేందర్‌రావు, అక్షరాల తోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్, నంది అవార్డు గ్రహీత దేవేంద్ర, ప్రముఖ కవులు కపిల రాంకుమార్, పొత్తూరి సీతారావురావు, ఇబ్రహీం నిర్గుణ్, రమణ, కోంద్రు బ్రహ్మం, కొమ్మవరపు కృష్ణయ్య, కన్నెగంటి వెంకటయ్య, ఫణిమాధవి, తాళ్లూరి రాధ, మద్దినేని జ్యోతి తదితరులు పాల్గొన్నారు. కథల, కవితల పోటీల విజేతల్లో సన్మాన గ్రహీతలు వీరే...వురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీల్లో మొదటి బహువుతిని ఎస్‌వికె సంహితనాయుడు(హైదరాబాద్), ద్వితీయ బహువుతిని కంచర్ల శ్రీనివాస్(ఖమ్మం) అందుకున్నారు. ప్రోత్సాహక బహువుతులను పొత్తూరి సీతారావురాజు(కాకినాడ) అందుకున్నారు. వురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీల్లో మొదటి బహువుతిని నాంపల్లి సుజాత(ట్కహెదరాబాద్), ద్వితీయ బహువుతిని చిందం రమేష్(జగిత్యాల), తృతీయ బహువుతిని పొత్తూరి సీతారామారాజు(కాకినాడ) అందుకున్నారు. ప్రోత్సాహక బహువుతిని అవ్వారు శ్రీధర్‌బాబు(నెల్లూరు)అందుకున్నారు. వీరికి నగదు బహువుతులు అందచేసి సన్మానించారు.భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారం గ్రహీతలు వీరే...ప్రతి ఏటా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సాహితీ వేత్తలకు అందించే 'భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం' స్మారక పురస్కారాన్ని 2019లో ప్రారంభించారు. తొలి ఏడాది అభినవ మొల్ల చక్రవర్తుల లక్ష్మీనర్సమ్మకు, 2020లో పొత్తూరి వేంకటసుబ్బారావుకు, 2021లో దిలావర్‌కు, 2022లో బైరి ఇందిరకు, 2023లో తాటికొండాల నర్సింహారావుకు అందచేశారు. ఈ ఏడాది 2024 పురస్కారాన్ని ప్రముఖ రచయిత్రి సమ్మెట ఉమాదేవికి అందచేశారు. పురస్కారంతో పాటు ఆమెకు పది వేల నగదు బహువుతిని అందచేసి సన్మానించారు. సమీక్షల సమాహారం పుస్తకావిష్కరణ..జాతీయ స్థాయిలో వురిమళ్ల ఫౌండేషన్ నిర్వహించిన పుస్తక సమీక్షల పోటీల్లో విజేతైలెన విద్యార్థుల సమీక్షలతో కలిపి పుస్తకం వెలువరించారు. ఈ పుస్తకాన్ని వురిమళ్ల ఫౌండేషన్ 6వ వార్షికోత్సవంలో పుస్తక సమీక్షలు రాసిన విద్యార్థుల చేతనే ఆవిష్కరించారు. అనంతరం వురిమళ్ల సునంద మాట్లాడుతూ కథలు, కవితలు రాయడం సులభం, ఈ విద్యార్థులు ప్రముఖ కవుల పుస్తకాలను సమీక్ష చేసి పంపి పోటీల్లో విజేతలుగా నిలవడం అభినందనీయువున్నారు. ఈ సంద్భంగా బాలరచయితలకు సర్టిఫికెట్లు అందచేసి అభినందించారు.



# సామాజిక సేవలో చార్డ్ సంస్థది ప్రత్యేక స్థానం..

## 40 వసంతాలుగా అధ్యక్షులు సామల బాబు సేవలందించడం అభినందనీయం..

## చార్ట్ సంస్థ 30 వసంతాల వేడుకలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ప్రముఖ డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు

**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 29 (అక్షరంన్యూస్**






కామేపల్లి: సామాజిక సేవలో చార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ది ప్రత్యేక స్థానమని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, ప్రముఖ వైద్యులు, ఖమ్మం శ్రీరక్ష హాస్పిట ల్ అధినేత డాక్టర్ జి.వెంకటేశ్వర్లు, ప్రము ఖ సామాజికవేత్త, జాతీయ ఉత్తమ అవా ర్డు గ్రహీత చిలుముల రమేష్,వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోషయ్య అన్నారు. కామేపల్లి మండలం రామకృష్ణాపురం పంచాయతీ పరిధిలోని హరిచంద్రపురం గ్రామంలోని చార్డ్ సంస్థ కార్యాలయంలో చార్డ్ సంస్థ 30 వసంతాల వేడుకను ఆ సంస్థ అధ్యక్షులు సామల బాబు ఆధ్వ ర్యంలో ఆదివారం పండుగ వాతావరణం లో ఘనంగా నిర్వహించారు.వేడుకను పురస్కరించుకొని సంఘ పతాకాన్ని ఆవి ష్కరించారు.జాతీయనేతలకు ,మాతృమూర్తి విగ్రహానికి పూలమాలలు వేసి వేడుకలను ప్రారంభించారు.30 వసంతా ల వేడుక విశిష్టతను ఈ సందర్భంగా అధ్యక్షులు సామల బాబు, ఉపాధ్యక్షులు జి.రామనాథం,కార్యదర్శి పుచ్చా ప్రభాకర్ వివరించారు.సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిం చిన సామాజిక సేవా కార్యక్రమాల ప్రగతి నివేదికను వివరించారు.అందుకు సం బంధించిన ప్రత్యేక బుక్ లెట్ ను ఆవిష్క రించారు.అనంతరం జరిగిన సభలో డిసి సిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, డాక్టర్ జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స మాజంలో చేసే సేవను బట్టే తగిన గుర్తిం పు లభిస్తుంది అన్నారు. సామాజిక సేవ దృక్పథాన్ని ప్రతి ఒక్కరు అలవర్చుకొని సమాజ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు.సంస్థ అధ్యక్షులు సామల బాబు 40 వసంతాలు సామాజిక సేవారంగంలో పూర్తి చేయడం, చార్డ్ సంస్థ ను స్థాపించి 30 వసంతాలు దిగ్విజయంగా పూర్తి చేసుకోవటం ప్రశంసనీయమన్నారు. ఆ సంస్థ సేవలను అభినందించారు. సభ అనంతరం సామల బాబు - హైమావతి దంపతులను శాలువా కప్పి పూలమాల లతో ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు.అదే విధంగా ముఖ్య అతి థులుగా హాజరైన మేకల మల్లి బాబు యాదవ్, డాక్టర్ జి వి, ప్రముఖ సామాజి కవేత్త చిలుములరమేష్ ను చార్డ్ సంస్థ ప్రతినిధి బృందం శాలువా కప్పి సత్కరిం చి వారి సేవలను కొనియాడటం జరిగిం ది.జ్ఞాపికలు కూడా అందజేశారు. పండుగ వాతావరణంలో నిర్వహించిన ఈ 30 వ సంతాల వేడుక కార్యక్రమంలో కృష్ణారా వు, నరసింహారావు, చిన్నప్ప, శంకర్, నవీ న్, గుగులోత్ రాందాస్, అజ్మీర లక్ష్మణ్, లాలు, రాజేష్, జరపల దశరథ్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు నాయక్, బి.శేఖర్,సాయి, చార్డ్ సంస్థ కు చెందిన జర్పుల రవీందర్, భీముడు, గ్రామస్తులు, లబ్ధిదారులు, రైతులు, గిరిజనులు, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, సామాజిక సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# అవ్వకు అన్నం పెడదాం" కార్యక్రమాన్ని ఆదరించండి...

## బహుజన అభ్యుదయ సేవా సమితి...

**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 29 (అక్షరంన్యూస్)**



వైరా మండలం, గన్నవరం గ్రామంలో అవ్వకు అన్నం పెడదాం కార్యక్రమం లో భాగంగా ప్రతి వారం వృద్ధులకు మధ్యాహ్నం భోజనాన్ని అందిందిస్తున్న విషయం తెలిసిందే.ఈ కార్యక్రమం లో పేద వృద్ధులకు, ఒంటరిగా జీవిస్తున్న వృద్ధులకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుచు మంచానికే పరిమితమైన వృద్ధులకు మధ్యాహ్న భోజనాన్ని వారంలో ఒక రోజు అందిస్తున్నాము, ఈ కార్యక్రమం ప్రతి రోజు కొనసాగాలని ఆశిస్తున్నాము అందుకు ప్రతి ఒక్కరూ దాతలు గా ముందుకు రావాలని బహుజన అభ్యుదయ సేవా సమితి, హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం కోరారు. ఈ సందర్భంగా బహుజన అభ్యుదయ సేవా సమితి అధ్యక్షురాలు, హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఆదూరి మణి మాట్లాడుతూ నడవలేని వృద్ధులకు వారి ఇంటికే భోజనాన్ని క్యారేజ్ లను ఏర్పాటు చేసి పంపడం జరుగుతుందని అన్నారు. మా సొంత పనులు మేము చేసుకొంటూ కొంత సమయాన్ని వృద్ధులకు ఆహారాన్ని పెట్టుటకు కావాల్సిన నిధుల కోసం దాతల నుండి విరాళాలు సేకరించేందుకు కేటాయిస్తున్నామని తెలిపారు. సహాయం చేయాలనుకునే వారు ప్రతి శనివారం గన్నవరంలో జరిగే కార్యక్రమానికి స్వయంగా వచ్చి, పాల్గొని మీ సహకారాన్ని అందించవచ్చని అన్నారు. లేదా మాకు ఫోన్ చేసి సహాయం చేయగలరని కోరారు. అనంతరం వృద్ధులకు నాణ్యమైన, రుచికరమైన పదార్థాలతో భోజనాన్ని అందించారు.

# కాంట్రాక్ట్ కార్మికుల లాభాల బోనస్ వెనక శ్రీధర్ బాబు కృషి మరువలేనిది



**పని లేని కొందరు కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు.**
**-టీబీజీక్స్ ఒక మునిగిపోయిన నావ**
**ఓడిపోయిన నెల తిరగకుండానే యూనియన్ పదవులకు రాజీనామా చేసి ఐ ఎన్ టి యు సి లో చేరడానికి కాంగ్రెస్ మంత్రులు చుట్టూ తిరుగుతున్న ముగ్గురు నాయకులు.**
**ఐఎన్టిఈసి లో జాయిన్ అయిన 100 మంది కాంట్రాక్ట్ కార్మికులు**
**ఓసిపి -2 గేట్ మీటింగ్ లో కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్**

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 29 అక్షరం న్యూస్:** కాంట్రాక్ట్ కార్మికుల లాభాల బోనస్ వెనక మంత్రి వర్యులు శ్రీధర్ బాబు కృషి మరువలేనిది పని లేని కొందరు కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం చేస్తున్నారుఅని తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ అన్నారు.ఆదివారం ఆర్జి త్రీ ఓసిపి టు లో ఐఎన్టీయూసీ ఓసి 2 పిట్ సెక్రెటరీ రామిండ్ల మనోహర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గేట్ మీటింగ్ లో ముఖ్యఅతిథిగా ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్, మినిమం వెజ్ బోర్డ్ కమిటీ మెంబర్, జనక్ ప్రసాద్ , ఐ ఎన్ టి యు సి సీనియర్ సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్, ధర్మపురి , ఆర్జీత్రీ ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం తర్వాత అనేక సభలు పెట్టి సింగరేణికి మేలు చేస్తానని నమ్మవలికిన కెసిఆర్, ఇచ్చిన అనేక హామీలను నిలుపు కోలేక పోయాడని.సింగరేణి సంస్థకు తెలంగాణ ట్రాన్స్ కో , జె న్ కో లు 30 వేల కోట్ల రూపాయల బకాయి పడితే వాటిని చెల్లించటం కోసం చొరవ చూపాల్సింది పోయి, దానిని అడ్డుకొని సింగరేణి నీ దివాలా తియించాడని .శ్రీరాంపూర్ లో 2018 సంవత్సరంలో ఆత్మీయ సమ్మేళనం అని పెద్ద మీటింగ్ పెట్టి, సింగరేణికి ఒక రోజు సెలవు ప్రకటించి, బస్సుల ద్వారా కార్మికుల ను రప్పించి, గొప్ప గొప్ప హామీలు ప్రకటించాడు .కానీ ఒకటి కూడా అమలు జరపలేదని.కార్మికులకు 10 వేల కొత్త క్వార్టర్లు కడతానని ఇచ్చిన హామీని తుంగలో తొక్కిన విషయం గుర్తు చేశారు .అంతే కాకుండా రామగుండంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తానని చెప్పి దానీ గురించి అసలు ఆలోచన చేయలేదని పది కొత్త గనులను ప్రారంభిస్తానని వాటిలో భూగర్భగనులు కూడా ఉంటాయని ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి కొత్తగనులు ప్రారంభించకపోగా ఉన్న గనులు ఎనిమిదింటినీ మూయించాడని65 వేల కార్మికుల సంఖ్యను 45000 కుదించాడుసింగరేణినీ అంతర్జాతీయ కంపెనీ చేయిస్తానని , సింగరేణి ద్వారా ఇండోనేషియాలో ఆస్ట్రేలియాలో బొగ్గు గనులు తవ్విస్తానని ప్రగల్బాడు పలికి ఒక్క ఇతర దేశంలో గనులు ప్రారంభించలేదని.కారుణ్య నియామకంలో కరోనా వల్ల మెడికల్ బోర్డు జరగకపోవడం వల్ల ,అనేకమంది వారసులకు వయసు బారు అయింది కాబట్టి వయోపరిమితి 35 నుంచి 40 ఏళ్ళకి పెంచాలని కార్మికులు మొత్తుకుంటే. అది చేస్తానని హామీ ఇచ్చిఆ మాట నిలుపు కొలేదని. కాంగ్రెస్ వచ్చిన నెలల వ్యవధిలో చేశామని చెప్పారు .

కార్మికులు సరిహద్దులో సైనికులు లాంటి వారని, వారికి ఇన్కమ్ టాక్స్ నుంచి మినహాయింపు తెస్తానని చెప్పి అసెంబ్లీలో హడావిడి చేశాడు కానీ తర్వాత పట్టించుకున్న పాపాన పోలేదన్నారు ఈ మాయమాటలను కార్మికులు నమ్మలేదు కాబట్టి కెసిఆర్ మోసాన్ని పసిగట్టి మొన్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కార్మికులు వారి కుటుంబ సభ్యులకు ఆయనకు గట్టిగా బుద్ధి చెప్పారని. ఓడిపోయిన నెల తిరగకుండానే యూనియన్ పదవులకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరడానికి మంత్రులు చుట్టూ తిరుగుతున్నారని వారికి కొంచమైనా సిగ్గు ఉండాలని అన్నారు. అంతే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 30 రోజుల్లోనే వారసత్వ ఉద్యోగాలకు వయోపరిమితి 35 నుంచి 40 సంవత్సరాల పెంచుతూ నిర్ణయం తీసుకోవడం జరిగిందని రామగుండంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి నిర్ణయం చేయటం జరిగింది అని .పెండింగ్లో ఉన్న 441 మంది డిపెండెంట్ లకు స్వయంగా ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ఉపముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు.ఇది కాక టిఆర్ఎస్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో కొన్ని ఉద్యోగ నియామక పరీక్షలో అక్రమాలు జరగా అటువంటి అక్రమాలు జరగకుండా ఉండేందుకు కంప్యూటర్ బేస్ టెస్ట్ ఆధారంగా 1580 మందిని ఉద్యోగాలకు తీసుకోవడం జరిగిందని. సింగరేణి విస్తరణ కోసం ప్రస్తుత థర్మల్ పవర్ ప్లాంట్ లో మరో 800 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయటానికి టెండర్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని . బి పవర్ హౌస్ ఉన్న ప్రాంతంలో మరో 800 మెగా వాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి అంగీకరించడం జరిగిందని. సింగరేణి సంస్థకు సుస్థిర ఆర్థిక పునాదులు కల్పించడం కోసం సోలార్ పవర్ ను విస్తరించడం జరుగుతుందని. గతంలో కన్నా ఎక్కువ లాభాలు ఇచ్చిన కొందరు పని లేని వారు పని గట్టుకొని కార్మికులను తప్పు దోవ పట్టిస్తున్నారు అని కార్మికులు గమనించాలి అని సింగరేణి అంతర్జాతీయ స్థాయికి చేర్చడానికి ఈ ప్రభుత్వము కృతనిచ్చేయంతో ముందుకు పోతున్నతరుణంలో పనిగట్టుకొనికార్మికులను అనవసరంగా రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవద్దని హితవు చెబుతున్నాను. అనంతరం ఐ ఎన్ టి యు సి పై ఆకర్షితులై 100 మంది వివిధ యూనియన్ల నుండి జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఐ ఎన్ టి సి లో జాయిన్ అయ్యారు . ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి , సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంఛార్జి వికాస్ కుమార్ యాదవ్ , నాయకులు రామరావు , కుమార్ , ఓదెలు , కొమురయ్య , కాంట్రాక్ట్ కార్మికుల సంఘం నాయకులు ఉడుత శంకర్ , కిరణ్

## ప్రతి భారతీయుడు స్వాతంత్ర సమరయోధుల గురించి తెలుసుకోవాలి

**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 29 అక్షరం న్యూస్**



జాతిపిత మహాత్మా గాంధీ జీవితం ప్రపంచానికి స్ఫూర్తిదాయకం అహింసా మార్గంలో నడిచి విజయాన్ని సాధించవచ్చని ఆయన నిరూపించిన విధానం అనేకమందిలో స్వాతంత్ర్య కాంక్షను రగిల్చింది అని తెలిపారు బాలసాని వెంకటేశం 155 వ గాంధీ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని గాంధీ మహాత్ముని సూక్తులు కస్తూరిబా గాంధీ వయోజన విద్యామాల మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ లకు సంబంధించిన సాహిత్యాన్ని పెద్దపల్లిలో పంపిణీ చేయడం జరుగుతుందని పెద్దపల్లి జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం జిల్లా అధ్యక్షులు బాలసాని వెంకటేశం తెలిపారు తెలంగాణ గాంధీ స్మారక నిధి హైదరాబాద్ వారిచే ప్రచురితమైన ఇట్టి పుస్తకాలను గాంధీజీ సూచించిన నిర్మాణ కార్యక్రమాలను ప్రజలలో బహుళ ప్రచారం చేసి వారి ఆశయ సిద్ధికి కృషి చేయడంకోసం ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుంది అని అన్నారు ప్రతి భారతీయుడు స్వాతంత్ర సమరయోధుల గురించి తెలుసుకోవాలని వారి ఆశయాలను ముందుకు కొనసాగించాలని కోరారు ఇందుకు సంబంధించిన పుస్తకాలు కావాల్సినవారు 9177990879 సెల్ నెంబర్ లో సంప్రదించవలసిందిగా బాలసాని వెంకటేశం సూచించారు

## లారీ ఓనర్స్ సమస్యలు పరిష్కరించాలి

**అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంజిరెడ్డి.**




**పెద్దపల్లి రూరల్, సెప్టెంబర్ 29 అక్షరం న్యూస్‌బీ**

రాష్ట్రంలో లారీ ఓనర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్రప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సి. అంజిరెడ్డి డిమాండ్ చేశారు. పెద్దపల్లి లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్క్రాప్ పాలసీ, క్వార్టర్లీ టాక్స్ మాఫీ, సింగిల్ పర్మిట్, లోకల్ కారిలకు ఇన్స్యూరెన్స్ రుసుం తగ్గింపు, 15 ఏళ్లు దాటిన కార్తీక ఫిట్ నెస్ ఫీజు తగ్గింపు, తదితర అంశాలపై చర్చించి ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించుకునే వరకు లారీ ఓనర్స్ ఐక్యంగా కదలి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో అసోసియేషన్ ఛైర్మన్ రామినేని శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, పెద్దపల్లి లారీ ఓనర్స్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ భారీ, కార్యదర్శి బూత్కూరి తిరుపతి, ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి ఎండి జహంగీర్, కోశాధికారి ఎండి అఫ్జల్, రాష్ట్ర, జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.



## అక్టోబర్ 2 న స్వతంత్ర సమరయోధులు .సుదర్శన్ రావు స్మృతి సంచిక ఆవిష్కరణ.

**నాగర్ కర్నూలు సెప్టెంబర్ 28(అక్షరం న్యూస్ )**

స్వాతంత్ర్య సమరయోధులు పెంటమరాజు సుదర్శన్ రావు స్మృతి సంచిక "మన గాంధీ" అక్టోబర్ రెండున బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం తిరుమల ఫంక్షన్ హాల్ లో ఉదయం 10గంటలకు ఆవిష్కరణ జరుగుతుందని నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు వనపట్ల సుబ్బయ్య ప్రధానకార్యదర్శి పి. వహీద్ ఖాన్ లు తెలిపారు.స్వాతంత్ర్య సమరయోధులుగా, జాతీయోన్నత పాఠశాల కార్యదర్శిగా మార్కెట్ కమిటి మొదటి చైర్మన్ గా శ్రీపురం గ్రామసర్పంచ్ గా వివిధ సేవలందించి అనేక సామాజిక సంఘసంస్కరణలకు ఉద్యమించిన సుదర్శన్ రావు జీవిత చరిత్రను ఒక పుస్తకంగా తీసుకొచ్చామని తెలిపారు. సిని రచయిత పరిశోధకులు హెచ్.రమేష్ బాబు సంపాదకత్వంలొ వచ్చిన "మన గాంధీ " పెంటమరాజు సుదర్శన్ రావు స్మృతి సంచిక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ,స్థానిక పార్లమెంట్ సభ్యులు మల్లురవి తదితరులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి కవులు కళాకారులు బందుమిత్రులు విద్యార్థులు కుటుంబ సభ్యులు అందరు హాజరై విజయవంతం చేయగలరని కోరారు.

## అనారోగ్యం తో మహిళ మృతి



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ సెప్టెంబర్ 29(అక్షరం న్యూస్)**

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం లోని కోమట్లగూడెం గ్రామానికి చెందిన దుర్గం సారమ్మ (45) అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు మధ్యాహ్నం మూడు గంటల 30 నిమిషాలకు హాజర హాస్పిటల్ వరంగల్ లో తుది శ్వాస విడిచారు వారు మరణించిన వార్త తెలియగానే నేత కాని కులస్తులు తీవ్ర దిగ్భ్రాంతిలోనయ్యారు వారు స్వర్గలోకంలో వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని దుర్గం లక్ష్మయ్య కు వారి కుటుంబానికి సానుభూతిని తెలుపుతూ దుర్గం సారమ్మ కు సంతాపం తెలిపి వారికి ఘన నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటిస్తూ... జోహార్ సారమ్మ ఈకార్యక్రమంలో నేత కాని కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతికి మనం సహకరిస్తే.. ప్రకృతి మనల్ని కాపాడుతుంది: జయరాజు

### జయరాజు నూరేళ్లు చల్లగా ఉండాలి డాక్టర్. రమేష్ బాబు

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ సెప్టెంబర్.29/ అక్షరం న్యూస్**



మనకు అందనంత స్థాయిలో, విభిన్న రంగాల్లో తన ప్రతిభని కనబరుస్తూ..సామాజిక, సాహిత్య, రంగాల్లో ఎన్నో అద్భుత ఆవిష్కరణలు చేస్తున్న జయరాజును, ఆ ప్రకృతి నిండు నూరేళ కాపాడుతుందని బాలోత్సవ్ జాతీయ కన్వీనర్ డాక్టర్. వాసిరెడ్డి రమేష్ బాబు అన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురై, స్థానిక ప్రకృతి ఆశ్రమంలో చికిత్స పొంది, తిరిగి వెళుతున్న సందర్భంగా ఆదివారం, బస్టాండ్ సమీపంలో గల ప్రకృతి ఆశ్రమంలో, ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సామాజిక, సంస్కృతిక అంశాలతో పాటు బుద్ధిజంను, ప్రకృతి ప్రేమను సమాజంలోని కిందిస్థాయి వరకు అర్థమయ్యేలా, పాటలు రాస్తూ, పాడుతూ సాధారణ ప్రజల మనసులను దోచుకున్న ప్రకృతి కవి జయరాజు అని అన్నారు. అలాంటివారికి, ఎలాంటి అనారోగ్యం వచ్చినా ప్రకృతి వారిని కాపాడుతుందని ఆయన తెలిపారు. అనంతరం స్థానిక ప్రకృతి ఆశ్రమం వ్యవస్థాపకులు, ప్రకృతి కవి, ప్రజా గాయకులు జయరాజు మాట్లాడుతూ.. ప్రకృతికి మనం సహకరిస్తే, ప్రకృతి మనల్ని కాపాడుతుందని అన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురైన తనకు, కొత్తగూడెంలో ప్రకృతి ఆశ్రమంలో హెచ్.ఆర్. సుగుణా రావు ప్రకృతి వైద్యం అందించాడని అన్నారు. ఈ సందర్భంగా ఆయన్ను అభినందించారు. కొత్తగూడెంలో తనకున్న మిత్రులు చూపిన ఆత్మీయత, అనురాగాలను జీవితాంతం గుర్తుంచుకుంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. డా. బత్తుల కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన 'ఆత్మీయ సమ్మేళనం' లో ప్రకృతి ఆశ్రమం సభ్యులు మొక్కల వెంకటయ్య, డాక్టర్ కనకరాజు, సీనియర్ న్యాయవాదులు పురుషోత్తమరావు, రమేష్ కుమార్ మక్కడ్, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య, సుగుణారావు, కొచ్చర్ల కమలారాని, ఏజిఎం. గోనె శ్రీకాంత్, ముస్తఫా, ఆనంద్, మాజీ జడ్పిటిసి వసంతక్క, జె.బాలశౌరి, యర్రా కామేష్, నాగ సీతారాములు, సింగ్ ఉపేందర్, మారపాక రమేష్, గాయకులు వెంకట ముత్యం, తుంపురి శివ, మాజీ ఎంపిటిసి శిరీష, సాగర్, మంగ తాయి, శోభారాణి, లక్మి, మొక్కల రాజశేఖర్, డా. వెంకట్, వేముల శ్రీను తదితరులు పాల్గొన్నారు. కే హెచ్ ప్రసాద్ వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా జయరాజు దంపతులను ప్రకృతి ఆశ్రమం సభ్యులు ఘనంగా సత్కరించి, సన్మానించి, అభినందనలు తెలియజేశారు.

## ఐటిఐ వాకర్స్ ఏకగ్రీవంగా అసోసియేషన్ ఎన్నికల తీర్మానం

**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 29 అక్షరం న్యూస్**



పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐ గ్రౌండ్ వాకర్ అసోసియేషన్ 2024-26 సంవత్సరానికి జరగవలసిన అసోసియేషన్ ఎన్నికలు ఈనెల 27న నామినేషన్ 28న నామినేషన్ ఉపసంహరణ 29న ఎన్నికలు జరగవలసి ఉన్నాయని కాగా 27 న ఎటువంటి నామినేషన్లు దాఖలు కాలేదని 28న శనివారం రోజున పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐ గ్రౌండ్ అసోసియేషన్ హాజరైన మెజారిటీ సభ్యులు ఏకగ్రీవంగా అసోసియేషన్ 2024 -26 సంవత్సరానికి గాను జరగావలసిన ఎన్నికల నేపథ్యంలో ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది పెద్దపల్లి ఐటిఐ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ 2024-2026 సంవత్సరానికి సంబంధించి ఎన్నికల నేపథ్యంలో అసోసియేషన్ హాజరైన సభ్యులందరూ సమిష్టిగా చర్చించిన అనంతరం జరిగినటువంటి ఏకగ్రీవ తీర్మానం ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ పెద్దపెల్లి జిల్లా కోఆర్డినేటర్ అన్నేడి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పేర్కొనబడిన పదవుల కోసం అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని హాజరైన సభ్యులు అందరూ సమిష్టిగా ఇలాంటి అభ్యంతరాలు లేకుండా తీర్మానించారు కావున పదవులకు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం వలన ఎన్నికలు పూర్తయినట్లు అధికారికంగా తీర్మానించారు అధ్యక్షులుగా కొట్టే లక్ష్మయ్య ఉపాధ్యక్షుడు గుంటికుమారస్వామి ప్రధాన కార్యదర్శి చింతపండు రాజమల్లు సంయుక్త కార్యదర్శి అలుగు వెల్లి కృష్ణారెడ్డి కోశాధికారి దిటీ సతీష్ కార్యవర్గ సభ్యులుగా ధరణి సతీష్ గోపు శ్రీనివాస్ ఏలువాక రమేష్ వేముల రాజమౌళి గండు వెంకన్న బండారి వెంకన్న ఉనుకొండ సునీల్ వైద్యుల వెంకటరమణ రాచూరి శ్రీకాంత్ ఎడవల్లి చంద్రారెడ్డి వేముల నరేందర్ లను ఎంచుకోవడం జరిగిందని ఎన్నికల ప్రత్యేక అధికారి కొండ బత్తుల ఆంజనేయులు గంగుల చంద్రశేఖర్ తెలిపారు

## సిరిపురం యువకుడికి డాక్టరేట్

**కొత్తపల్లి బలరాం కృష్ణ కు డాక్టరేట్ ..పలువురు అభినందనలు..**
**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 29 (అక్షరంన్యూస్)**



వైరా మండలం సిరిపురం కెజి గ్రామానికి చెందిన "కొత్తపల్లి బలరాం కృష్ణ"కు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ని ఆంగ్ల విభాగం వారు "డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ "(పిహెచ్ డి) ని ప్రదానం చేశారు . " మంజు కపూర్ మరియు అనితా నాయర్ రచించిన నవలలో స్త్రీ పాత్రల అధ్యయనం" పై పరిశోధన చేశారు.. ఈ పరిశోధన ప్రొఫెసర్ "బి. విజయ " పర్యవేక్షణలో జరిగింది అని బలరామకృష్ణ తెలిపారు. మారుమూల గ్రామలా నుండి విద్యాభ్యాసం కొనసాగించి నేడు "డాక్టరేట్" సాధించడం పై గ్రామస్తులు స్నేహితులు మరియు గురువులు అభినందించారు..

## గోవిందు రోశమ్మ కి నివాళులు అర్పించిన మంగపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ..



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 29 (అక్షరంన్యూస్)**

అన్నారుగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు మాతృమూర్తి గోవిందు రోశమ్మ ఇటీవల మృతి చెందారు. ఆదివారం గ్రామంలో దశదిన కర్మ కార్యక్రమం నిర్వహించారు.ఆ కార్యక్రమానికి హాజరై నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మంగాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుజ్జర్లపూడి చింటు, మాజీ ఉపసర్పంచ్ దుగుదేవర నర్సింహారావు, గ్రామ పెద్దలు కాటికి నాగయ్య, అభి, ప్రసాద్, కిషోర్, ఉపేదర్, భిక్షం, తదితరులు ఉన్నారు.

## మానవుడి సంఘ జీవన విధానాన్ని సంస్కరించే ప్రయత్నమే కమ్యూనిజం...

### దేశాభివృద్ధికి కమ్యూనిజమే ప్రత్యామ్నాయం...
### కందునూరి శ్రీనివాస్ సిపిఎం గార్ల మండల కార్యదర్శి...
### ఘనంగా ప్రారంభమైన సిపిఎం శాఖ మహాసభ...




**మహబూబాబాద్ /గార్ల /సెప్టెంబర్ 29/అక్షరం న్యూస్...**

సామజిక జీవన విధానం, పరిపాలన విధానం, ఆర్థిక విధానాలలో మౌళిక మార్పులు తప్పనిసరిగా తీసుకురావాలని, తద్వారా సమాజంలోని అనేక అసమానతలను ఎలా తొలగించవచ్చునో చేయబడిన ప్రతిపధానల రూపమే కమ్యూనిజమని,దేశాభివృద్ధికి కమ్యూనిజమే ప్రత్యామ్నాయం అని సిపిఎం గార్ల మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రం లోని స్థానిక కాగితం వెంకటి నగర్, అక్కి సైదులు ప్రాంగణంలో కందునూరి ఈశ్వర్ లింగం అధ్యక్షతన జరిగిన సిపిఎం పార్టీ పురుషుల, మహిళ శాఖల మహాసభలో కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశంలో మతోన్మాదం రోజురోజుకు పెరిగిపోతుందని ప్రజలు కుల, మతాల పేరుతో దాడులకు, హత్యలకు,హత్యాచారాలకు గురవుతున్నారని, మతోన్మాదం నుండి ప్రజలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల సమస్యల పై,పాలక వర్గాలు అనుసరిస్తున్న దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పార్టీ శ్రేణులు నిరంతరం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. మహాసభ కు ముందుగా పార్టీ జెండాను సిపిఎం పార్టీ సినియర్ నాయకురాలు కందునూరి అనంతలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ జాతీయ నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య, సీతారాం ఏచూరి, బుద్దాదేవ్ భట్టాచార్య ల చిత్ర పటాలకు పూల మాల లతో ఘనంగా నివాళులు అర్పించారు. అట్టహాసంగా ప్రారంభమైన ఈ మహాసభలో జిల్లా నాయకులు కందునూరి కవితా, భూక్య హరి, మండల నాయకులు వి. పి వెంకటేశ్వర్లు, ఎసత్యవతి,మౌనిక,ఎల్లయ్య,శాఖ కార్యదర్శులు అలవాల రామకృష్ణ, తాళ్లపల్లి రమా, సభ్యులు బాజీ,వీరభద్రం, శంకర్, నాగరాజు, కె ఎల్లయ్య, లక్మీ,సుజాత, నాగమణి,కె మహేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులకు పట్టని ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ..పట్టించుకోని ప్రజాప్రతినిధి

### నొప్పులకు వాడే డైక్లోఫీనాక్ ఇంజెక్షన్లు, గాయాలకు కట్టే బ్యాండేజ్ లు కూడా లేకపోవడం చాలా దారుణం
### మందుల కొరతతో...రోగుల ఇబ్బంది
### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : యెర్రా కామేష్



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ సెప్టెంబర్.29/ అక్షరం న్యూస్:**

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటం మూలంగా డ్రైనేజ్ నుండి వచ్చే మురికినీరు ఆసుపత్రి ప్రాంగణంలో ప్రవహించడం వల్ల విపరీతమైన దుర్వాసన వేదజల్లుతున్నా అధికారులకు పట్టింపే లేదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ యెర్రా కామేష్ ఆరోపించారు. ఆదివారం పార్టీ శ్రేణులతో కలసి ఆసుపత్రి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు సుమారు 600 మందికి పైగా ఔట్ పేషంట్స్ వచ్చే ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన డాక్టర్లు లేక ఉన్న డాక్టర్లు కూడా సమయానికి రాక రోగులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆసుపత్రిలో మందులు లేక, నొప్పులకు వాడే డైక్లోఫీనాక్ లాంటి ఇంజెక్షన్లు , రోగులకు కట్టడానికి బ్యాండేజ్ లు కూడా లేకపోవడం చాలా దారుణమన్నారు. ప్రభుత్వాసుపత్రిలో సమస్యల గురించి ఎన్నిసార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినా...పరిస్థితుల్లో ఎలాంటి మార్పు లేదని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఉన్న సమస్యలపై కనీసం దృష్టిసారించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోగాలు నయం చేసుకునేందుకు వచ్చే ప్రభుత్వ ఆసుపత్రిలోని ప్రాంగణం...లేని రోగాలను తీసుకొచ్చేలా ఉందని ఆరోపించారు. ప్రజారోగ్యం పట్టని పాలకుల వల్ల ఎలాంటి ఉపయోగం లేదన్నారు. ఔట్ పేషంట్స్ స్లీప్ లు ఉదయం 9గంటలకు మొదలు పెడితే కొంత మంది వైద్యులు 10 గంటల తర్వాత ఆసుపత్రికి వస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడం కోసం తక్షణమే ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇన్ పేషెంట్లు, ఔట్ పేషెంట్లకు సరైన వైద్య చికిత్సలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని, జిల్లా అధికారులు డాక్టర్ల కొరత అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి డాక్టర్ల నియామకం చేపట్టాలని, మందుల కొరతను నివారించాలని లేని పక్షంలో ప్రజలతో మమేకమై ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ముందే దీక్షకు పూనుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బహుజన కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, వినయ్, అబ్దుల్, హరికృష్ణ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు .

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం.



**నాగర్ కర్నూల్ జిల్లా / తెల్కపల్లి /సెప్టెంబర్ 30(అక్షరం న్యూస్ )**

తెల్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1990 - 91 విద్యా సంవత్సరం లో 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మండల కేంద్రంలో ఒకే వేదికపై కలుసుకొని 33 సంవత్సరాల క్రితం పదో తరగతి పూర్తి చేసుకున్న సందర్భాన్ని వారి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు ఒకరికొకరు పంచుకొని వారి వారి అనుభవాలు తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు పాఠశాలలో చదివిన మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. ఈకార్యక్రంలో నరహరి. ఇబ్రహీం.నరేందర్ మోహనాచారి వేణుగోపాల్ రెడ్డి. రామకృష్ణారెడ్డి. రాములు రామచందర్ నాగరాణి జ్యోతి.అరుణ. నివేదిత.శ్రీరాములు. కృష్ణయ్యతో పాటు 80 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## బ్రాంచ్ మేనేజర్ ఎల్ ప్రభాకర్ కి సన్మానం..

**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 29 (అక్షరంన్యూస్)**

2024 2025 ఆర్థిక సంవత్సరం ఇల్లందు ఎల్ఐసి ఆఫీస్ సింగిల్ ప్రీమియం బడ్జెట్ను పూర్తి చేయించిన బ్రాంచ్ మేనేజర్ ఎల్ ప్రభాకర్ కి గమిడి నరసింహారావు గంజి రాంబాబు సన్మానించారు.

# ప్రజల మౌలిక వసతుల కల్పనే నా లక్ష్యం

### మున్సిపాలిటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా
### అర్హులైన పేదలకు అందించి గృహ వసతి కల్పిస్తాం ఎమ్మెల్యే: కూనంనేని
### అధికారులు నిత్యం పర్యవేక్షించాలి, నిర్మాణాల్లో లోపాలు జరిగితే ఉపేక్షించేదిలేదు
### రూ.4.70కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కూనంనేని శంకుస్థాపన.

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ సెప్టెంబర్.28/ అక్షరం న్యూస్**

కొత్తగూడెం మున్సిపాలిటీలో ప్రజల అవసరాలు, సమస్యలను గుర్తించి వాటి పరిస్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 6 నుంచి 12వార్డుల్లో రూ.4.70కోట్ల డిఏంఎఫ్ నిధులతో చేపట్టనున్న సిసి రోడ్లు, డ్రైన్లు, పార్కుల నిర్మాణపనులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శుక్రవారం శంకుస్థాపన చేసి ఇప్పటికే పూర్తయిన పనులకు ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ గడిచిన పదినెలల కాలంలో మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, మున్సిపాలిటీ పరిధిలో అంతర్గత రోడ్లు, పారిశుద్ధ్య సమస్య పరిస్కారానికి డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణపనులు శరవేంగా జరుగుతున్నాయని తెలిపారు. పట్టణ ప్రజల ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. త్వరలో మంజూరు కానున్న ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలకు అందించి గృహ వసతి కల్పిస్తామని తెలిపారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతగా, పదికాలాలపాటు నిలిచివుండేలా చేపట్టాలని అందుకు అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, నిర్మాణాల్లో లోపాలు జరిగితే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. తమ ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణ పనులపై దృష్టిసారించి నాణ్యతతో పనులు జరిగేలా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదే కాకుండా ప్రజలపై కూడా ఉంటుందన్నారు. మరో 4.30కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు జరుగుతాయని కూనంనేని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, తహసీల్దార్ పుల్లయ్య, కమిషనర్




శేషాంజన్ స్వామి, ఇరిగేషన్ డీఈ రవికుమార్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్య శ్రీనివాస్, మునిగడప పద్మ, బోయిన విజయ్ కుమార్, నరసింహ, నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, పిడుగు శ్రీనివాస్, ఫేహీమ్, సుధాకర్, రంగారావు, రామారావు, దుర్గ, గోపికృష్ణ, ఖయుమ్, షాహీన్ తదితరులు పాల్గొన్నారు.

---

## ప్రవక్త ముహమ్మద్ (స.అ.సం) వారి చారిత్రాత్మక నిర్ణయాలు

**ప్రతీ కర్మకు ఒక రోజు ఆ దైవం ఎదుట నిలబడి జవాబు చెప్పుకోవలసి ఉంటుంది మహమ్మద్ (స.అ.సం)**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ సెప్టెంబర్.29/ అక్షరం**



స్ఫాఫర్బీ దైవాదేశాలను అనుసరించి, ముహమ్మద్ ప్రవక్త అనేక సాంఘిక సంస్కరణలను చేపట్టారు. తాము చేసే ప్రతీ కర్మకు ఒక రోజు ఆ దైవం ఎదుట నిలబడి జవాబు చెప్పుకోవలసి ఉంటుందని బోధించడం ద్వారా ఆయన ప్రజలలో దైవ భీతిని జనింపజేశారు. ఆయన స్వేఛ్ఛా వ్యాపారాన్ని, నైతిక పెట్టుబడులను ప్రోత్సహిస్తూనే కార్మికుల హక్కులను పరిరక్షించి, వడ్డీని నిషేధించారు. మద్యాన్ని, మాదక ద్రవ్యాలను, వ్యభిచారాన్ని, ఇతర నేర ప్రవృత్తులను నిషేధించి ఒక ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రజలకు పరిచయం చేశారు. గృహ హింసను ఖండించి, స్త్రీలకు వారి అభిప్రాయాలను వెలిబుచ్చే స్వేచ్ఛను ప్రసాదించారు. జంతు, వృక్ష, పర్యావరణ పరిరక్షణకు అవసరమైన చట్టాలను చేశారు. సమాజానికి ఉపయోగపడే జ్ఞానం అది ఎక్కడున్నా సరే నేర్చుకోవాలని ప్రజలను ప్రోత్సహించారు. దాని పర్యవసానంగా ముస్లిములు తమ మత విశ్వాసాలకు మరియు విజ్ఞాన శాస్త్రానికి మధ్య వైరుధ్యాలను లేదా సంఘర్షణను ఎదుర్కొనలేదు సరికదా వారు అనేక వందల సంవత్సరాల పాటు శాస్త్ర సాంకేతిక రంగాలలో జరిగిన అభివృద్ధిలో ముందుండి పాలు పంచుకున్నారు.ఇస్లాం చరిత్రలో గొప్ప విజయం (సులేహ్ హుదైబియా).. ఇస్లాం చరిత్రలో ఒక ముఖ్యమైన సంఘటన, ప్రవక్త ముహమ్మద్ (స) మరియు అతని అనుచరులు మక్కాను విడిచిపెట్టిన ఆరవ సంవత్సరంలో హుదైబియా ఒప్పందంపై సంతకం చేయబడింది. బదర్ యుద్ధంలో విజయం సాధించినప్పటికీ , ఆ సమయంలో ముస్లింలు మక్కాలోని ప్రత్యర్థులపై దాడి చేసేంత బలం లేదు. కానీ వారు పవిత్ర కాబాను సందర్శించి తవాఫ్ చేయాలని కోరుకున్నారు. యుద్ధం చేయకుండా , ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టం లేకుండా పరస్పర ఒప్పందంతో గెలుచుకున్న వ్యవహారాన్ని ఇస్లామిక్ చరిత్రలో దీన్ని (సులేహ్ హుదైబియా) ఒక గొప్ప విజయం గా భావిస్తుంటారు. (సులేహ్ అంటే ఒప్పందం) హుదైభియ అంటే మక్కాకు సమీపంలోని ఒక ప్రదేశం పేరు. హుదైభియ లోనే ప్రవక్త ముహమ్మద్ (స.అ) కు ప్రత్యర్థుల మధ్య ఒప్పందం జరిగింది. హుదేభియ ఒప్పంద ప్రకారం ముస్లింలు ఆ సంవత్సరం కాబాను సందర్శించకుండా మదీనాకు తిరిగి వస్తారన్నది చాలా ముఖ్యమైన విషయం. బదులుగా... వచ్చే సంవత్సరం వారు మూడు రోజుల పాటు మక్కాలో ప్రవేశం మరియు శాంతియుత బస అనుమతించబడతారు. ఈ ఒప్పందంలో 10 సంవత్సరాల పాటు పార్టీల మధ్య యుద్ధ విరమణ జరగాలని నిర్ణయించారు. ఈ సమయంలో, ప్రజలు సురక్షితంగా మరియు సామరస్యంతో జీవించాలని భావించారు. హుదైభియ ఒప్పందంలో కీలక పాఠాలు.. హుదైభియ ఒప్పందంలో కీలక పాఠాలు ఈ ఒడంబడిక ఇస్లాం చరిత్రలో కీలకమైన స్థానాన్ని ఆక్రమించడమే కాకుండా, ప్రస్తుత కాలంలో కూడా ముఖ్యమైన విలువను కలిగి ఉంది. ఈ ఒప్పందం ముస్లింలకు సహనం మరియు సౌమ్యత గురించి అనేక ముఖ్యమైన పాఠాలను అందిస్తుంది. దాని నుండి నేర్చుకోగల పాఠాలు.... సహనం ప్రతి సమస్యను పరిష్కరించగలదు, ఇది సాధించడం కష్టమైన ధర్మం, కానీ ప్రతి సమస్యను పరిష్కరించే శక్తి దానికి ఉంది. ప్రారంభంలో ఒప్పందం యొక్క పరిస్థితులు ముస్లింలకు అనుకూలంగా లేకపోయినా, ప్రవక్త ముహమ్మద్ (స) సహనం చూపినందున, శాంతి హామీ ఇవ్వబడింది. మీ కత్తిని ఎత్తడం ఎల్లప్పుడూ సమాధానం కాదు ప్రవక్త ముహమ్మద్ (స) చాలా మంది ధైర్యమైన ముస్లిం సోదరుల మద్దతును కలిగి ఉన్నారు. అయినప్పటికీ, సవాళ్లు ఎదురైనప్పటికీ తన కత్తిని పైకి లేపడానికి బదులుగా, ఆయన శాంతియుత చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ఎంచుకున్నారు. అందువల్ల హుదైబియా ఒప్పందం శాంతి మార్గంలో నడవడం చాలా ముఖ్యమైనదని సూచిస్తుంది.ముస్లింలు ఒప్పందాలను గౌరవించాలి అనేది ఒప్పంధం వెనుక ఉన్న అసలు లక్ష్యం.

## తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మానం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 29 అక్షరం న్యూస్:**

సికింద్రాబాద్ హరిహర కళాభవన్ లో ఆదివారం తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మాన కార్యక్రమం లో రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన తెలంగాణ మలి దశ ఉద్యమకారాని నూనె మల్లేశ్వరి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు దుద్యాల శ్యామలలు ఘనంగా శాలువా సన్మనా పత్రం తో మల్లేశ్వరిని అలాగే కొలిపాక రాజ్యలక్ష్మిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులు ఫోరం నాయకులు నాయకురాల్లు పాల్గొన్నారు.

## మాలలపై భయంకరమైన దాడి జరుగుతుంది

### సుప్రీంకోర్టుకు వర్గీకరణకు తాము వ్యతిరేకం కాదు

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



తాము సుప్రీం కోర్టు తీర్పుకు, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకం కాదని, డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఆలోచనా విధానంతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలనే కోరుకున్నామని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాల పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో రామగుండం ఎన్టీపీసీ శ్రీ లక్ష్మీ నరసింహ గార్డెన్స్ లో ఆదివారం జరిగిన మాల కుల బాంధవుల, ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, నాగరాజు, సమతా సైనిక్ దళ్ జాతీయ కార్యదర్శి దిగంబర్ కాంబ్లే, టీమ్ జిల్లా అధ్యక్షులు బద్దం డానియల్, ఇతర అతిథులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాజాగా కులగణన జరిగిన తర్వాతే దామాషా పద్ధతిలో వర్గీకరణ రిజర్వేషన్ల అమలు జరగాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని తెలిపారు. మాలలపై భయంకరమైన దాడి జరుగుతోందనీ, మందకృష్ణ మాదిగ, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాలలపై వ్యతిరేకంగా మాట్లాడుతున్నారన్నారు. మాదిగలకు మాలలు ఎప్పుడు వ్యతిరేకం కాదనీ, తప్పుడు భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి అప్రదిష్టపాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఎన్నికల సమయంలో తమపై తప్పుడు ప్రచారం చేశారనీ, ఇప్పుడు సైతం తాము మాదిగలకు వ్యతిరేకమంటూ ట్రోల్ చేస్తున్నారని ఆరోపించారు. అన్ని కులాలు సభలు, సమావేశాలు నిర్వహించుకుంటారని, మాలలు సభ జరుపుకుంటేనే, సమావేశం నిర్వహించుకుంటేనే ఎందుకింత కక్ష, ద్వేషమని ప్రశ్నించారు. అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఎస్సి వర్గీకరణపై పోరాడుతామని తెలిపారు. ప్రతి జిల్లాలోని మాల కులస్తులు, ఉద్యోగులు ఐక్యంగా ఉండాలని, ఐక్యతతోనే మన హక్కులు సాధించుకుంటామని పిలుపునిచ్చారు. మాలలందరినీ ఐక్యం చేస్తూ నవంబర్ లో హైదారాబాద్ వేదికగా భారీ బహిరంగ సభను నిర్వహించాలని నిర్ణయించినట్లు వారు వెల్లడించారు. ఈ సమ్మేళనానికి టీమ్ జిల్లా అధ్యక్షులు బద్దం డానియల్ అధ్యక్షత వహించగా మాల సంఘం సీనియర్ నాయకులు గుమ్మడి కుమారస్వామి, ముక్క సుదర్శన్, కె.ఆనంద్, కార్పొరేటర్లు జేవి. రాజు, దొంత శ్రీనివాస్, దేవ వెంకటేశం, దామెర నర్సయ్య, కె.రమేష్, పసుల రామ్మూర్తి, భాస్కర్, సర్వయ్య, జగన్ మోహన్, కూన రవి కుమార్, దీపక్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు. కాగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి వేల సంఖ్యలో మాల కులస్తులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## దశదినకర్మలకు హాజరై చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించిన ములుగు నియోజకవర్గ ఇన్చార్జి- శ్రీమతి బడే నాగజ్యోతి -జగదీష్



**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ సెప్టెంబర్ 29(అక్షరం న్యూస్ )**

కొత్తగూడ మండలంలోని గుంజేడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త అయినా బట్టు సాంబయ్య ఇటీవలే మృతి చెందగా ఈరోజు దశదినకర్మలకు హాజరై చిత్రపటానికి పూలు మాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి 6వేల రూపాయిలు ఆర్థిక సహాయం అందజేసి ఆ కుటుంబానికి పార్టీ పరంగా అండగా ఉంటామని హామీ ఇచ్చాన్నారు. ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బడే నాగజ్యోతి-జగదీష్ వెంట కొత్తగూడ మండల పార్టీ అధ్యక్షులు వేణు యాదవ్, మండల అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్,మాజీ ఎంపీపీ ధారం స్వామి,%రాజు% డైరెక్టర్ ఢిల్లీ మోహన్ రావు మాజీ ఎంపీటీసీ లింగన్న, మాజీ సర్పంచ్ లు వీరన్న, రవి, పార్టీ సీనియర్ నాయకులు, బుర్కా మల్లయ్య, ప్రశాంత్, రామోజీ నాయక్, సురేష్ నాయక్, తదితరులు పాలుగోన్నారు.

## ాతుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ ను పరమర్శించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ సెప్టెంబర్29 (అక్షరం న్యూస్ )**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం గోపాలపురం గ్రామంలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ మాతృ మూర్తి వట్టం సమ్మక్క ఇటీవల వృద్ధాప్యం లో మరణించడం జరిగింది.వారి తల్లి మరణ వార్త తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అదేశం మేరకు ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి జాతీయ నాయకుడు లిగుగిళ్ళ పీరయ్య మాదిగలి , ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి నాయకుడు మిడతపల్లి యాకయ్య మాదిగ జిల్లా అధికార ప్రతినిధి ,ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షుడు తీగల ప్రేమ్ సాగర్ మాదిగ , సీనియర్ నాయకులు గుగ్గిళ్ళ వెంకన్న మాదిగ,బెడ బుడిగా జంగం పస్థం అబ్బాస్,రామకృష్ణ , , గిరిజన సామాజిక వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గూగులోత్ కిషన్ నాయక్ , సైదులు తది తరులు పరామర్శించడం జరిగింది

## ఎన్టిపిసి రామగుండంలో ముగిసిన రాజ్ భాష హిందీ పక్షోత్సవాలు

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**




గత 15 రోజులుగా నిర్వహిస్తున్న రాజ్ భాష హిందీ పక్షోత్సవాలు ఎన్టిపిసి రామగుండం జ్యోతి నగర్ టౌన్షిప్ లోని కాకతీయ ఫంక్షన్ హాల్ లో ముగింపు కార్యక్రమాన్ని శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరంహిందీ రాజ్‌భాషా అధికారి ఆదేశ్ కుమార్ పాండే హిందీ పఖ్వాడా నివేదికను సమర్పించారు. తన ప్రసంగంలో, పాండు దేశానికి ఏకీకృత భాషగా హిందీ యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు మరియు భారతదేశం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వంతో వారిని పెంపొందించడం ద్వారా వారి పిల్లలకు భాషను నేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.టౌన్‌షిప్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన వైబ్రెంట్ సాంస్కృతిక కార్యక్రమం ఈ కార్యక్రమంలో ముఖ్యాంశం, ఇది ప్రేక్షకులను ఆకర్షించింది మరియు వేడుకకు పండుగ స్ఫూర్తిని జోడించింది.ఈ కార్యక్రమం బహుమతుల పంపిణీ కార్యక్రమంతో ముగిసింది, ఇందులో పదిహేను రోజులలో నిర్వహించిన 14 విభిన్న పోటీలలో విజేతలను సత్కరించారు. ఈ పోటీల్లో ఉద్యోగులు, కుటుంబాలు, విద్యార్థులు, , సిఐఎస్ఎఫ్ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.ఈ వేడుకలో జనరల్ మేనేజర్లు దీప్తి మహిళా సమితి సభ్యులు విభాగ అధిపతులు సీనియర్ గుర్తింపు యూనియన్ ఐ ఎన్ టి యు సి నేతలు నా అధికారుల సంఘం ఎస్సీ ఎస్టీ వెల్ఫే అసోసియేషన్ ప్రతినిధులు 300 మందికి పైగా ప్రేక్షకులతో హాజరయ్యారు.

## అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి కృతజ్ఞతలు.. ప్రతి డివిజన్ కి సహకారం

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన వెంటనే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఎస్ డి ఎఫనిధులతో ప్రతి డివిజన్ అభివృద్ధికై ఐదు లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. దీని లో భాగంగా 7వ డివిజన్ పవర్ హౌస్ కాలనీ లో రోడ్డు నిర్మాణానికి టెండర్ పూర్తి చేసి ఆదివారం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షుడు యం డీ నాజీముద్దీన్ అధ్యక్షతన జరిగిన శంకుస్థాపన కార్యక్రమం కి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు లిబొంతల రాజేష్‌లి అన్న,7వ డివిజన్ కార్పొరేటర్ లివేగోళపు రమాదేవి శ్రీనివాస్‌లి కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ తిప్పరపు శ్రీనివాస్ పాల్గొన్నారుబొంతల రాజేష్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్న సహకారం తో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి లో ముందుంటుంది మరియు గోదావరిఖనికి గుండెకాయ అయినా లక్ష్మీ నగర్ ని సుందరంగా తీర్చిదిద్దడంతోపాటు రోడ్డు వెడల్పు అండర్ గ్రౌండ్ వైరింగ్ తో పాటు గోదావరిఖని ఒక స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.1లి800 మెగావాట్ల పవర్ ప్లాంట్ తెచ్చిన ఘనత కేవలం రాజ్ ఠాకూర్ అన్న దక్కుతుంది.స్థానికులకే ఉద్యోగాలు కేటాయించాలని సింగరేణిలో వేరే రాష్ట్రం నుండి వచ్చి ఇక్కడ విధులు చేస్తున్న వారిని పంపించి స్థానిక యువతకే 80% ప్రాధాన్యత ఇచ్చి ఉద్యోగాలు కల్పించాలని ఎమ్మెల్యే గారు పట్టు పట్టి స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కంకణాలు మౌనిక రాజు, అరిఫ్,కొదటి వినోద్,అజయ్,అక్బర్,కళ్యాణ్,ఓదెలుకాలనీవాసులు ఆర్కెటి శంకర్, దశరథ,నరేష్,విమల , నంది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## జీసస్ ట్రూత్ మినిస్ట్రీ స్ వారి ఆధ్వర్యంలో మల్లెల విజయ్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ సెప్టెంబర్ 29(అక్షరం న్యూస్ )**



మహబూబాబాద్ జిల్లా కొత్త గూడ కేంద్రం గాంధీ నగర్ లో గత 20రోజులక్రితం అనారోగ్యపరిస్థితి లో మరణించిన మల్లెల విజయ్ కుటుంబానికి జీసస్ ట్రూత్ మినిస్ట్రీస్ క్రిస్టియన్ సంస్థ పాస్టర్ డేవిడ్ పాల్ (సత్యం) ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం బ్యాగ్ కొన్ని నిత్యావసర సరుకులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాస్టర్ అమ్మ మంజుల డేవిడ్, తేజస్, సంఘ సభ్యులు తీగల ప్రేమ్ సాగర్ తీగల సృజన, సాలోమోన్ హేమేశ్వర్ లక్ష్మణ్ పాల్గొన్నారు

## బారసాల వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు..



**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 29 (అక్షరంన్యూస్)**

వైరా నియోజకవర్గంలోని జూలూరుపాడు పట్టణంలో తుళ్లూరు రమేష్, రాధిక మనవడు ఆరుష్ బారసాల వేడుక ఆదివారం ఏవీఆర్ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ వేడుకకు జిల్లా కాంగ్రెస్ నాయకులు రాంపూడి రోశయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధావత్ సైదులు నాయక్ హాజరై చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేష్,శరత్, పాషా, కుటుంబ సభ్యులు తుళ్లూరి కనకయ్య సక్కుబాయి తదితరులు ఉన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే స్ఫూర్తితో కుల నిర్మూలనకై పోరాడుదాం

### సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

మహాత్మ జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ స్థాపన 151వ వార్షికోత్సవం సందర్భంగా సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ ఆధ్వర్యంలో “కుల నిర్మూలన సదస్సు” నిర్వహించారు. మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి ల చిత్రపటానికి పూలమేల వేసే నివాళులు అర్పించిన అనంతరం సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదిమ సమాజంలో మనుషులందరూ సమానంగా జీవించారని అన్నారు. భారతదేశంపై ఆర్యుల దండయాత్ర తర్వాత పరిణామ క్రమంలో కులము ఏర్పడదని అన్నారు. మనుషుల మధ్య వివక్షత మంచి విషయం కాదని వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. చాతుర్వర్ణ వ్యవస్థ అమానవీయ విలువలను నేర్పుతోందన్నారు.

వృత్తుల ఆధారంగా కులాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. కుల నిర్మూలన పోరాటంలో కార్మికులు, కర్షకులు,యువకులు, విద్యార్థులు మహిళలు కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. కుల వివక్షను పాటిస్తున్నటువంటి సిద్ధాంతాలకు వ్యతిరేకంగా నిలబడాలని అన్నారు. వీటికి వ్యతిరేకంగా 1873 సెప్టెంబర్ 24 తారీఖున జ్యోతిరావు పూలే సత్యశోధకు సమాజ్ సంస్థను స్థాపించి పోరాట రూపాన్ని ఎన్నుకొన్నారన్నారు. ప్రజల మధ్య ఐక్యతను సమానత్వ భావనను పెంపొందించడంలో మహాత్మ జ్యోతిబాపూలే పూలే ఆదర్శనీయడని తెలిపారు. స్త్రీలకు చదువు కావాలని పూలే భార్య అయిన సావిత్రికి చదువు నేర్పి మహిళలకు విద్య అందించే విధంగా ముందుకు నడిపారు అన్నారు. పూలే స్థాపించిన సత్యశోధకు సమాజ్ ఏర్పడి 151 సంవత్సరాలు గడిచిన సమాజంలో కులం నేటికీ కొనసాగుతుందన్నారు.సమాజ మార్పు కోసం కుల నిర్మూలన కోసం, పోరాడినటువంటి ఎందరో మహానుభావులను ఆదర్శంగా తీసుకొని కార్మిక వర్గం రైతాంగం ముందుకు పోవాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేటికీ కుల మత రాజకీయాలతోటి అధికరణ రావాలని చిచ్చులు పెడుతూ ఓట్ల రాజకీయాలు చేస్తున్నారు బాధ్యత విప్లవ సంఘాలకు ఉంది అని అన్నారు విద్యారంగాన్ని మతతత్వంతో జోడిస్తూ మూఢనమ్మకాలను పెంచి పోషించే విధంగా సిలబస్ రూపొందిస్తున్నారు ప్రజల సమస్యలు పరిష్కరించకుండా గుళ్ళు గోపురాలు జాతర్లంటూ మతం మత్తులోనే పేద ప్రజలు అన్నారు అందరికి విద్య కావాలని కొట్లాడిన జ్యోతిరావు పూలే సావిత్రిబాయి స్ఫూర్తి విద్యార్థులు యువకులు ఆదర్శంగా తీసుకొని అసమానతలు లేని సమాజం కోసం పోరాడాలికేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను రైతులను ప్రజలను నిరుద్యోగులను పట్టించుకోకుండా కొత్త సమస్యలు సృష్టిస్తుందిఎప్పటికప్పుడు పాలకులు చేస్తున్న అవినీతి పాలనపైన ప్రజలకు తెలియజేస్తూ ప్రజా ఉద్యమంలో నిర్మించాలని అన్నారుఈ కార్యక్రమానికి సిపిఎంఎల్ మాస్ లైవ్ జిల్లా నాయకులు గుమ్మడి వెంకన్న అధ్యక్షత వహించగాజిల్లా సహా కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి జిల్లా నాయకులు ఆడెపు శంకర్ మార్త రామన్న గొల్లపల్లి చంద్రన్న కోడిపుంజుల లక్ష్మి పెండ్యాల రమేష్ గూడూరు వైకుంఠం ప్రగతిశీల యువజన సంఘం నాయకులు బండి అశోక్ పార్టీ డివిజన్ నాయకులు టీగుట్ల రాములుప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు మార్త రథక్క తుల శంకర్ మాటేటి రమేష్ కళాకారులు వేముల లక్ష్మణ్ భారత కార్మిక సంఘాల సమాఖ్య నాయకులు రాయమల్లునాతోపాటు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## సత్యశోధక్ సమాజ్” స్ఫూర్తితో - కుల మత రహిత సమాజంకై పోరాడుదాం

### అపార్ట్మెంట్లలో కులాన్ని బట్టి ఇల్లు కిరాయికిస్తున్నారు.. నిర్వాహకులపై ఎస్సీ ఎస్టీ ఆక్ట్ పెట్టి జైలుకు పంపాలి..

### ఇ నరేష్ జిల్లా నాయకులు “సి పి ఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ”.

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**




మహాత్మ “జ్యోతిబాపూలే” స్థాపించిన “”సత్యశోధక్ సమాజ్” 152 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, “సి పి ఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ”కేంద్ర కమిటీ పిలుపు మేరకు “కుల నిర్మూలన సదస్సు” లో బాగంగా ఆదివారం అంతర్గాం మండలం, పెద్దంపేట భగత్ సింగ్ భవన్లో పార్టీ జిల్లా నాయకులు మేరుగు చంద్రయ్య అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా నాయకులు ఇ నరేష్ హాజరై మాట్లాడుతూ…కుల పీడనకు, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని, కుల మత భేదం లేని సమ సమాజం రావాలని అన్నారు. ఈ ఆధునిక యుగంలో కూడా డబ్బున్న వారు కులాలు అడ్డుపెట్టుకుని కింది కులాల వారిని. నీచంగా చూస్తున్నారని అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కూడా కొత్తగా వెలిసిన అపార్ట్మెంట్లలో తక్కువ కులం వారికి కిరాయికి ఇవ్వడం లేదని అన్నారు. ఈ అపార్ట్మెంట్ నిర్వాహకులను కఠినంగా శిక్షించాలని పోలీసులు జోక్యం చేసుకొని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఆక్ట్ పెట్టి జైలుకు పంపాలని అన్నారు., కులరక్కసిని కూలదోయాలని ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటి మేధావులు అనేకమంది మహాత్మ “జ్యోతి బాపులే” స్థాపించిన “సత్యశోధక్ సమాజ్” స్ఫూర్తితో కుల రహిత సమాజం కోసం అనేక పోరాటాలు నిర్వహించారని, నేడు బిజెపి మోడీ ప్రభుత్వం మనువాదాన్ని పెంచి పోషించి ప్రజల మధ్యలో చిచ్చు పెడుతుందని, రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి కార్మికులను రైతులను కట్టు బానిసలుగా మార్చి వేస్తుందని అలాగే దేశంలోని యావత్సంపదను ఆదాని, అంబానీ లాంటి కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతుందని దుయ్యబట్టారు, ఈ కులమతాలకు మరియు కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కొల్లూరు మల్లేష్, “పివో డబ్ల్యూ” రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడిపుంజుల జ్యోతి, పొట్యాల మాజీ సర్పంచ్ వేల్పుల సాంబన్న, పెద్దంపేట తాజా మాజీ ఉపసర్పంచ్ కోడిపుంజుల భూమేష్, పార్టీ డివిజన్, మండల నాయకులు పైడిపల్లి రమేష్, బొంతు ఆనంద్, గొట్టే శంకర్, లింగంపల్లి శంకర్, ఎన్ రమేష్, కోడిపుంజుల సప్న, బి మదునక్క, పి అమృతమ్మ, కె రాజమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అబ్బురపరిచిన చిన్నారి రేష్మి వందేమాతర గేయం, నాలెడ్జ్..

### మారుమోగిన అన్నారుగూడెం అంగన్ వాడీ 7వ సెంటర్..

**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 29 (అక్షరంన్యూస్)**



చిన్నారి రేష్మి జనరల్ నాలెడ్జ్ సభికులను ఎంతగానో ఆకట్టుకుంది. తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన కొత్తపల్లి రేష్మి గ్రామంలోని ఏడవ అంగన్వాడి కేంద్రానికి వెళ్తుంది. శనివారం తల్లాడలో నిర్వహించిన పోషణ అభియాన్ మాసోత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆ చిన్నారి పాడిన వందేమాతర గేయం, జనరల్ నాలెడ్జి ఎంతగానో ఆకట్టుకుంది. ఐదేళ్లలోపు చిన్నారి అన్ని జనరల్ నాలెడ్జ్ చదువుతూ శభాష్ అనిపించుకుంది. టీచర్ కోపెల మీనాకుమారి అడిగిన ప్రతి ప్రశ్నకు జవాబిస్తూ అబ్బురపరిచింది. దీంతో వేదికపై ఉన్న ఎమ్మెల్యేతో పాటు సభి కులు ఉత్సాహంతో చప్పట్లు కొట్టారు. అంగన్వాడీల్లో చదువుకు, పనితీరుకు నిదర్శనంగా సెంటర్లు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు సిడిపిఓ, సూపర్వైజర్, పలువురు అధికారులు ఆ సెంటర్ టీచర్ మీనాకుమారిని, ఆయాను ప్రత్యేకంగా అభినందించారు.

# నిడిగొండ సంపులో నీరు వేడెక్కుతున్నది

### డిస్కవరీ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్ )సెప్టెంబర్ 29:**

ఎక్కడైనా ఇంట్లో తవ్వుకున్న సంపులో నీరు వేడెక్కి ఆవిర్లు కక్కుతుందా ? ఆశ్చర్యం కలిగించే ఈ సంఘటన ..జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామంలో చోటు చేసుకుంది. నిడిగొండ గ్రామంలోనే మండపం వద్ద జైపాల్ రెడ్డి ఇంటిలో సంపు ఉంది. గత నెల రోజులుగా వారి కుటుంబం స్థానికంగ లేదు. ఈరోజు ఉదయం నిడిగొండకు చేరుకున్నాడు. తన ఇంటిని శుభ్రం చేసుకుంటుండగా సంపు నీటితో అవసరం పడింది. సంపు పైన మూత తీయగానే ఒక్కసారిగా సంపు నుండి వేడి ఆవిరి బయటకు వచ్చింది. ఆ నీళ్లలో చేయి పెడితే కాలిపోయి బొబ్బలెక్కుతుంది. స్థానిక యువకులైన క్రిష్ణ, మధులు డిస్కవరీ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డికి సమాచారం అందించగా సంపును సందర్శించి క్షేత్ర పరిశోధన చేశారు.సంపుకు ఎలాంటి విద్యుత్ కనెక్షన్ లేదు. పక్కనే 10 అడుగుల దూరంలో ఉన్న చేదబావి నీటిని, సమీపంలో ఉన్న ఇతరుల ఇళ్ళల్లో ఉన్న సంపుల్లో ఉన్న నీటిని పరీక్షించారు. ఒక్క జైపాల్ రెడ్డి ఇంటిలో సంపు నీరు మాత్రమే వేడెక్కుతుందని నిగ్గు దేల్చారు. స్థానిక విద్యుత్ అధికారులకు సమాచారం అందించగా వారు వచ్చి సాల్టినేషన్ పరీక్ష చేశారు.ఆ పరీక్షలో ఏమీ తేలలేదు. సంపులోని నీటిని పూర్తిగా తీసివేసి కొత్తగా నీటిని నింపి చూస్తే మరికొంత స్పష్టత వస్తుంది.సంపులో నీరు వేడెక్కడానికి మరిన్ని కారణాలు ఉండవచ్చు.సంపులో నీరు వేడెక్కడం అనే ప్రక్రియ అనేది గ్రీన్ హౌస్ వాయువుల ఉద్గారణవలన జరగవచ్చు. సంపు క్రింద క్లోరో ఫ్లోరో కార్బన్స్ మొదలగు వాయువుల ఉద్గారణం వలన భూమి అపరిసర ప్రాంతంలో వేడెక్కడం వలన ఆ సంపులోని నీరు వెడెక్కే అవకాశం ఉంది.పరిసరా ప్రాంతంలో బయోమాస్ టాంకర్ లీక్ కావడం వలన దానిలో వుండే వ్యర్థాల వలన ఉద్గారం అయ్యే మిథెన్ , కార్బన్ వలన కూడా సంపులో నీరు వెడెక్కవచ్చు .కృష్ణవస్తువు ( బ్లాక్ బాడీ ) భూమి అంతర్భాగంలో కృష్ణవస్తువు (నల్లని వస్తువు)అనవాల్లు ఉన్నచో ఉష్ణవికిరణం అనే ప్రక్రియ వలన నీరు వేడెక్కే అవకాశాలు ఉన్నాయి. ఈ ప్రక్రియలో నీరు ఉదయం నుంచి సాయంత్రం వరకు చల్లగా ఉండాలి.కానీ నిడిగొండలో నీరు 24 గంటలు వేడెక్కడం జరుగుతుంది.శాస్త్రవేత్తలు పరిశోధించి ఈ రహస్యం చేదించాలని గ్రామస్తులు కోరారు.

# బిజినెస్

## రెండో రోజూ నష్టాల్లో స్టాక్ మార్కెట్ సూచీలు




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిశాయి. నగదు లభ్యతను తగ్గించేందుకు ఆర్‌బీఐ ఇంక్రిమెంటల్ సీఆర్ఆర్‌ను 10 శాతానికి చేర్చడం, ద్రవ్యోల్బణ అంచనాలు పెంచడం వంటి చర్యలు నష్టానికి కారణమయ్యాయి.ప్రధానంగా ఫైనాన్షియల్ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. మరోవైపు అమెరికాలో ద్రవ్యోల్బణం మళ్లీ పెరగడంతో ఇవాళ ఆసియా మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపింది. వెరసి ఈ వారంతంలో మార్కెట్ సూచీలు నష్టపోయాయి.ఉదయం 65,727.80 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్.. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 65,274.61 కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 365.53 పాయింట్ల నష్టంతో 65,322.65 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 114.80 పాయింట్లు కోల్పోయి 19,428.30 పాయింట్ల వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 82.87గా ఉంది.సెన్సెక్స్ 30లో 9 షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి.

ఇండస్ ఇండ్ బ్యాంక్, ఎన్టీపీసీ, సన్ ఫార్మా, ఏషియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు నష్టపోయాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్, రిలయన్స్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు లాభపడ్డాయి. పీఎస్‌యూ బ్యాంక్ షేర్లు రాణించగా.. ఫార్మా, ఎఫ్ఎంసీజీ బ్యాఆంక్, ఆటో, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్ రంగాల సూచీలు నష్టపోయాయి.రాణించిన ఎల్ఐసీ: తొలి త్రైమాసిక ఫలితాల్లో రూ.9,544 కోట్ల నికర లాభాన్ని ప్రకటించిన నేపథ్యంలో ఎల్ఐసీ షేర్లు శుక్రవారం రాణించాయి. ఉదయం ఓ దశలో 6 శాతం మేర లాభపడిన షేర్లు.. చివరికి 2.85% లాభంతో 660.00 వద్ద ముగిశాయి.తగ్గిన అపోలో లాభం: అపోలో హాస్పిటల్స్ త్రైమాసిక ఫలితాలను వెల్లడించింది. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో ఏకీకృత నికర లాభం 47 శాతం క్షీణించి రూ.167 కోట్లుగా (పన్ను అనంతరం) నమోదైంది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.317 కోట్లు ప్రకటించడం గమనార్హం. ఆదాయం 16 శాతం మేర వృద్ధి చెంది 4,418 కోట్లుగా నమోదైంది. త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో అపోలో హాస్పిటల్స్ షేర్లు బీఎస్ఈలో 0.32 శాతం క్షీణించి రూ.4,905.05 వద్ద ముగిశాయి.

## వ్యక్తిగత రుణమా? ఈ విషయాలు తెలుసుకోండి..




చాలా మంది ఏదో సందర్భంలో చేబదుళ్లు తీసుకునే ఉంటారు. ఒకప్పుడు ఈ రుణాలను ప్రైవేటుగా పరిచయమున్న వ్యక్తుల నుంచి తీసుకునేవారు.ఇప్పుడు బ్యాంకులే ఆ పనిచేస్తున్నాయి. తమ ఖాతాదారులకు వ్యక్తిగత రుణాలు ఇవ్వడంలో ముందుంటున్నాయి. కొన్ని బ్యాంకులయితే క్రెడిట్ స్కోరు మెరుగ్గా ఉన్నవారికి %ూతీవ-ాజూజూాతీశీజవ%% రుణాలను మంజూరు చేస్తున్నాయి. ఒకవేళ మీరూ వ్యక్తిగత రుణం కోసం చూస్తుంటే.. ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే.

### రుణం సులభంగా

కారు, గృహ రుణంలా కాకుండా వ్యక్తిగత రుణం పొందడానికి రుణగ్రహీత బ్యాంకుకు ఎలాంటి సెక్యూరిటీ, పూచీకత్తును అందించాల్సిన అవసరం లేదు. వ్యక్తిగత రుణం పొందేందుకు.. కారు రుణం లేదా ఇంటి రుణం వంటి ఇతర రుణాలతో పోలిస్తే చాలా తక్కువ డాక్యుమెంటేషన్ అవసరం పడుతుంది. ఈ రుణం దరఖాస్తు చేయడం, పొందడం కూడా సులభమే.మీరు వ్యక్తిగత రుణం తీసుకోవాలని నిర్ణయించుకునే ముందు, మీ అవసరాన్ని అంచనా వేయండి. ప్రతి రుణం నెలవారీ ఈఎంఐలను కలిగి ఉంటుంది. అంటే మీ భవిష్యత్తు బడ్జెట్‌లో వడ్డీతో పాటు ఈ రుణం అదనపు వ్యయం అవుతుంది. మీరు తీసుకుంటున్న రుణం ఉత్పాదక ప్రయోజనం కోసమేనా? కాదా? అని చూసుకోండి. ఈ రోజుల్లో చాలా మందికి క్రెడిట్ కార్డులు ఉంటున్నాయి. దీంతో ప్రతినెలా క్రెడిట్ కార్డు బకాయిలు చెల్లించాల్సి ఉంటుంది. ఈ వ్యక్తిగత రుణం కూడా దానికి తోడయితే మరింత అప్పుల్లోకి వెళతారు. కాబట్టి వ్యక్తిగత రుణ డబ్బును మంచి ప్రయోజనం కోసమే ఉపయోగిస్తున్నారని నిర్ధారించుకోవాలి.వ్యక్తిగత రుణ ఆఫర్‌తో మిమ్మల్ని సంప్రదించే మొదటి బ్యాంకునే గుడ్డిగా అనుసరించొద్దు. మీరు బ్యాంకు నుంచి రుణం తీసుకునే ముందు, అందుబాటులో ఉన్న అన్ని రుణ సంస్థలు అందించే రుణాల వివరాలను పరిశోధించండి. మెరుగైన నిబంధనలతో వ్యక్తిగత రుణంపై తక్కువ వడ్డీ రేటుకు రుణం అందించే బ్యాంకును సంప్రదించండి. అలాగే, మీరు ఎంచుకున్న రుణం మీ అవసరాలకు సరిపోయేలా చూసుకోండి.రుణగ్రహీత మెరుగైన క్రెడిట్ స్కోరు.. వ్యక్తిగత రుణాన్ని తక్కువ వడ్డీకి పొందడానికి అవకాశాన్ని సృష్టిస్తుంది. సరైన స్కోరు లేనిపక్షంలో రుణం వచ్చే అవకాశం కోల్పోతారు. ఇది అసురక్షిత రుణం కాబట్టి, రుణ సంస్థకు రిస్క్ చాలా ఎక్కువగా ఉంటుంది. అందుచేత, బ్యాంకులు ఎక్కువ క్రెడిట్ స్కోరు కలిగి ఉన్న దరఖాస్తుదారులకు అనుకూలంగా ఉంటారు. మెరుగైన క్రెడిట్ స్కోరు కలిగి ఉన్న రుణగ్రహీతలు రీపేమెంట్ సామర్థ్యంలో కూడా మెరుగ్గా ఉంటారని రుణ సంస్థలు నమ్ముతాయి. 750, అంతకంటే ఎక్కువ క్రెడిట్ స్కోరు మీకు తక్కువ వడ్డీ రేటు, మంచి నిబంధనలతో వ్యక్తిగత రుణాన్ని పొందే మంచి అవకాశాన్ని అందిస్తుంది.తక్కువ క్రెడిట్ స్కోరు రీపేమెంట్ సామర్థ్యంలో రుణగ్రహీత హిస్టరీని సూచిస్తుంది. తక్కువ క్రెడిట్ స్కోరుతో ఏదైన రుణ సంస్థలో రుణాన్ని పొందినప్పటికీ, అధిక వడ్డీని చెల్లించాల్సి ఉంటుంది. రుణం కూడా ధరఖాస్తు చేసినదాని కంటే తక్కువ మొత్తమే మంజూరవుతుంది. పైగా రుణ నిబంధనలు కూడా కఠినంగానే ఉంటాయి. అందుచేత తక్కువ క్రెడిట్ స్కోరు అనేది రుణగ్రహీతలకు ఎర్ర జెండా లాంటిదని చెప్పొచ్చు.

### వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఫీజులు

వ్యక్తిగత రుణాలపై వడ్డీ రేట్లు.. ఇతర రుణాలతో పోలిస్తే ఎక్కువే అని చెప్పొచ్చు. ఈ అధిక వడ్డీ రేట్లు ఉండడం కారణమేమిటంటే ఈ రుణాలకు తాకట్టు, పూచీకత్తు అవసరం లేదు. ఈ రుణం తీసుకునే ముందు అనేక రుణసంస్థలతో పోల్చి చూసుకోవాలి. దీంతో ఏ రుణసంస్థ మీకు అనుకూలమైన నిబంధనలతో పాటు, తక్కువ వడ్డీ రేటును అందిస్తున్నదో తెలుసుకోవచ్చు. ఉదాహరణకు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మెరుగైన క్రెడిట్ స్కోరు ఉన్న రుణగ్రహీతలకు 9.25% కనిష్ఠ వడ్డీని వసూలు చేస్తుండంగా, ఇండస్ ఇండ్ బ్యాంకు రుణగ్రహీత క్రెడిట్ స్కోరును బట్టి 10.49-26.5% కనిష్ఠ, గరిష్ఠ వడ్డీ రేట్లను వసూలు చేస్తుంది. చాలా బ్యాంకులు ప్రాసెసింగ్ ఫీజులను 1-3% వరకు వసూలు చేస్తున్నాయి. అయితే, కరూర్ వైశ్యా బ్యాంకు అత్యల్పంగా 0.30% నుంచి ప్రాసెసింగ్ ఫీజులను వసూలు చేస్తుంది. ఈ విధంగా మీరు అనుకూలమైన నిబంధనలతో పాటు ఏ రుణ సంస్థ తక్కువ వడ్డీ రేటును, ప్రాసెసింగ్ ఫీజును వసూలు చేస్తున్నదో తెలుసుకోవాలి.వ్యక్తిగత రుణాన్ని దరఖాస్తు చేసే ముందు, మీరు దానికి అర్హులా కాదా అని తెలుసుకోవడానికి బ్యాంకులను సంప్రదించండి. ముఖ్యంగా ఉపాధిపరంగా వ్యక్తిగత రుణాన్ని ఆమోదించేటప్పుడు రుణ సంస్థలు చూసే ముఖ్యమైన నిబంధనలలో ఆదాయం ఒకటి. ఎందుకంటే రుణగ్రహీత రుణాన్ని తిరిగి చెల్లించగలడా లేదా అనే దానికి రుణగ్రహీత ఆర్జించే ఆదాయమే సూచిక. ఉదాహరణకు క్రెడిట్ స్కోరును బట్టి, నెలకు రూ.15 వేలు ఆర్జించేవారు కూడా ఈ వ్యక్తిగత రుణాన్ని పొందడానికి కొన్ని బ్యాంకులు అంగీకరిస్తున్నాయి. అధికాదాయం, క్రెడిట్ స్కోరు మెరుగ్గా ఉన్న ఖాతాదారులకు ప్రైవేటు బ్యాంకులు అత్యధికంగా రూ.50 లక్షల వరకు కూడా వ్యక్తిగత రుణాన్ని అందిస్తున్నాయి.కొంత మంది రుణగ్రహీతలు గడువుకు ముందే బకాయి మొత్తాన్ని ఒకేసారి చెల్లించడానికి సిద్ధపడుతుంటారు. రుణగ్రహీతల వద్ద మిగులు నిధులు ఉన్నప్పుడు ఈ రుణాన్ని ముందుగానే తీర్చి వేయడం మంచిదే. దీని వల్ల రుణానికి చెల్లించే వడ్డీ భారాన్ని తప్పించుకోవచ్చు. చాలా రుణ సంస్థలు ఈ ముందస్తు చెల్లింపులను ప్రీ-క్లోజర్ ఛార్జీలను తీసుకుని అంగీకరిస్తాయి. ఈ ఛార్జీలు బ్యాంకును బట్టి మారుతూ ఉంటాయి. ప్రీ-క్లోజర్ ఛార్జీలు మిగిలి ఉన్న రుణ కాలవ్యవధిని బట్టి ఉంటాయి. మిగిలి ఉన్న రుణ బకాయిలో 2-4% వరకు ఛార్జీలను బ్యాంకులు వసూలు చేస్తున్నాయి.

### ఎక్కువసార్లు దరఖాస్తు

వ్యక్తిగత రుణాన్ని దరఖాస్తు చేసేటప్పుడు తక్కువ వ్యవధిలో రుణం కోసం అనేక రుణసంస్థలకు అనేక సార్లు దరఖాస్తు చేయడం మంచిది కాదు. మీరు రుణం గురించి దరఖాస్తు చేసిన ప్రతిసారీ మీ 'పాన్' నంబర్‌ను నమోదు చేస్తారు. దీనివల్ల మీరు రుణ దరఖాస్తు ఎన్నిసార్లు చేశారో అనే విషయం మిగతా రుణసంస్థలకు కూడా తెలుస్తుంది. దీంతో అన్ని రుణ సంస్థలు మీరు రుణంపై చాలా ఆసక్తితో ఉన్నారని తెలుసుకుంటారు. మీరు రుణం తిరిగి చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నారని రుణ సంస్థలు భావిస్తాయి. దీనివల్ల మీ క్రెడిట్ స్కోరుపై ప్రతికూల ప్రభావం పడుతుంది. మీ పేలవమైన క్రెడిట్ స్కోరు కారణంగా రుణ దరఖాస్తును రుణ సంస్థ తిరస్కరించినట్లయితే, మీరు మళ్లీ రుణం కోసం దరఖాస్తు చేయడానికి కనీసం 6 నెలలు వేచి ఉండాలని నిపుణులు

## థైరాయిడ్ పేషెంట్లు తప్పక తినాల్సిన సూపర్ ఫుడ్ ఇది..!

### -ఈ చిన్న గింజల్లో పోషకాలు తెలిస్తే..



గుమ్మడి గింజల్లో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచి, మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తుంది. గుమ్మడి గింజలు మనకు చాలా కాలం పాటు ఆకలిని తగ్గించి, బరువు తగ్గడానికి సహాయపడతాయి. గుమ్మడి గింజల్లో జింక్ అధికంగా ఉంటుంది. జింక్ థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తికి చాలా ముఖ్యమైన ఖనిజం.థైరాయిడ్ అనేది మెడ ముందుభాగంలో ఉన్న ఒక గ్రంథి. ఇది శరీరంలోని వివిధ ప్రక్రియలను నియంత్రించే హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. అయితే థైరాయిడ్ గ్రంథి సరిగ్గా పని చేయకపోవడం వల్ల అనేక వ్యాధులు వస్తాయి. థైరాయిడ్ నుంచి బయటపడాలి అనుకొనేవారు గుమ్మడి గింజలను తీసుకోవాలి.గుమ్మడి గింజలు అనేవి కేవలం రుచిని పెంచేవి మాత్రమే కాదు. ముఖ్యంగా థైరాయిడ్ సమస్యలతో బాధపడే వారికి ఇవి అద్భుతమైన మందు. గుమ్మడి గింజల్లో ఉండే మెగ్నీషియం, పొటాషియం హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి.గుమ్మడి గింజలు దీర్ఘకాలిక వాపును తగ్గించడంలో సహాయపడతాయి. థైరాయిడ్ సమస్యలు చాలా సందర్భాలలో దీర్ఘకాలిక వాపుతో సంబంధం కలిగి ఉంటాయి. ఈ చిన్న గింజల్లో ప్రోటీన్లు, ఫ్యాట్స్, ఫైబర్, విటమిన్స్, మినరల్స్ అధికంగా ఉంటాయి.థైరాయిడ్ గ్రంథి సక్రమంగా పనిచేయడానికి అయోడిన్ అవసరం. గుమ్మడి గింజలు అయోడిన్‌ను సమతౌల్యం చేయడంలో సహాయపడతాయి. గుమ్మడి గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. పురుషులలో ప్రోస్టేట్ సమస్యలను తగ్గించడంలో గుమ్మడి గింజలు ఉపయోగపడతాయి. రక్తపోటును నియంత్రించి, గుండె జబ్బులను తగ్గిస్తాయి. గుమ్మడి గింజలు చూడడానికి చిన్నవిగా అనిపించినా అందులో దాగి ఉన్న పోషక విలువలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. గుమ్మడి గింజల్లో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం మెలటోనిన్ హార్మోన్ ఉత్పత్తిని పెంచి, మంచి నిద్రకు దోహదపడుతుంది.

## సమావేశాల్లో అరుపులు, తిట్లు.. సెబి బాస్‌పై అధికారుల ఫిర్యాదు!



సెబీ చీఫ్ మాధబి పురీ బుచ్ వరుస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. మొన్నటివరకు అదానీ షేర్ల వ్యవహారంతో, ఐసీఐసీఐ బ్యాంక్ జీతభత్యాల విషయంలో వార్తల్లో నిలిచిన ఆమె తాజాగా సెబీ అధికారులు చేసిన ఫిర్యాదులతో మరోసారి వివాదాల్లో నిలిచారు.బుచ్ ఆధ్వర్యంలోని క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ కార్యాలయంలో పని సంస్కృతిపై ఏకంగా సెబీ అధికారులే ఆమెపై ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. టాక్సిక్ వర్క్‌కల్చర్ గురించి సెబీ అధికారులు ఆర్థిక మంత్రిత్వశాఖకు ఫిర్యాదు చేశారని ఆంగ్ల మీడియా సంస్థ 'ఎకనమిక్ టైమ్స్' పేర్కొంది.సమావేశాల్లో అరవడం, తిట్టడం, బహిరంగంగా అవమానించడం ఆనవాయితీగా మారిపోయిందని ఆ లేఖలో పేర్కొన్నారు. గ్రూప్ సభ్యులపై అసభ్య పదజాలం ఉపయోగిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ప్రతీ నిమిషం టీమ్ సభ్యుల కదలికలను పర్యవేక్షిస్తున్నారని, అవాస్తవ లక్ష్యాలను విధిస్తున్నారన్నారు. దీంతో మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని, వర్క్-లైఫ్‌ని బ్యాలెన్స్ చేయలేకపోతున్నామని వాపోయారు. ఈ విషయంపై మేనేజ్‌మెంట్‌కు ఫిర్యాదు చేసినా ఏవిధమైన స్పందనా లేకపోవడంతోనే ఆర్థిక మంత్రిత్వశాఖకు లేఖ రాసినట్లు వారు తెలిపారు.ఉద్యోగులేం మరమనుషులు కాదు కీ ఇవ్వగానే ఎక్కువ పని చేయడానికి అని లేఖలో రాసుకొచ్చారు. ఇంతకుముందు ఆఫీసులోఉన్న మానసిక ఆరోగ్య సలహాదారు వద్దకు చాలా తక్కువమంది వెళ్లేవారు. ఇప్పుడు ఆ సంఖ్య పెరిగిందన్నారు. గత 2- 3ఏళ్లలో సెబీపై ఉద్యోగులకు విశ్వాసం పోతోందని, భయం పెరుగుతోందని పేర్కొన్నారు. సెబీ చరిత్రలోనే ఉద్యోగుల స్నేహపూర్వక విధానాలపై అధికారులు ఆందోళన వ్యక్తం చేయడం బహుశా ఇదే మొదటిసారి కావచ్చు. అయితే ఈ విషయంపై సెబీ స్పందించింది. పని సంస్కృతిలో భాగంగా సమీక్షా సమావేశాలు నిర్వహించడంలో మార్పులు తీసుకొచ్చాం అని పేర్కొంది.

## 10వేల లోపు శాంసంగ్ కొత్త ఫోన్.. వివరాలివే..!

ప్రముఖ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల సంస్థ శాంసంగ్ ఆకర్షణీయమైన డిజైన్‌తో కొత్త మొబైల్‌ను దేశీయ మార్కెట్‌ల్లోకి తీసుకొచ్చింది.శాంసంగ్ గెలాక్సీ ఏ06 పేరిట దీన్ని లాంచ్ చేసింది. 50ఎంపీ కెమెరా, 5,000 బ్యాటరీ, 25%ఔ% వైర్డ్ ఫాస్ట్ ఛార్జింగ్‌తో తీసుకొచ్చిన ఈ మొబైల్ ఫీచర్ల విషయాలపై ఓ లుక్కేయండి .సమావేశాల్లో అరుపులు, తిట్లు.. సెబీ బాస్‌పై అధికారుల ఫిర్యాదుశాంసంగ్ కొత్త స్మార్ట్‌ఫోన్ రెండు వేరియంట్లలో లభిస్తుంది. 4జీబీం64జీబీ వేరియంట్ ధర రూ.9,999గా కంపెనీ నిర్ణయించింది. 4జీబీం 128జీబీ వేరియంట్ ధర రూ.11,499గా కంపెనీ కంపెనీ ప్రకటించింది. బ్లాక్, గోల్డ్, లైట్ బ్లూ రంగుల్లో ఈ ఫోన్ లభిస్తుంది. ఇక ఫోన్ ఫీచర్ల విషయానికొస్తే.. 6.7 అంగుళాల హెచ్‌డీం పీఎల్ఎస్ ఎల్ఈడీ స్క్రీన్‌తో వస్తోంది. ఆక్టాకోర్ మీడియా టెక్ హీలియో జీ85 ప్రాసెసర్ అమర్చారు. ఆండ్రాయిడ్ 14 ఆధారిత వన్ యూఐ6తో పనిచేస్తుంది. మైక్రో ఎస్‌డీ కార్డ్ సాయంతో 1టీబీ వరకు స్టోరేజీ పెంచుకొనే సదుపాయం ఉంది. వెనకవైపు 50ఎంపీ రియల్ కెమెరా, 2ఎంపీ డెప్త్ సెన్సర్ అమర్చారు. సెల్ఫీ కోసం ముందువైపు 8ఎంపీ కెమెరా ఇచ్చారు. 4జీ, వైఫై, బ్లూటూత్ 5.3, 3.5%ఎఎ% ఆడియోజాక్, యూఎస్‌బీ టైప్-సీ పోర్ట్ ఫీచర్లు ఉన్నాయి.



# ఈ ఆహారంతో వృద్ధాప్య ఛాయలు దూరం..



ముఖంపై ముడతలతో త్వరగా కొందరిలో వృద్ధాప్యఛాయలు కనిపిస్తాయి. కొన్ని రకాల ఆహారాలను రోజూ తీసుకుంటే ఈ ప్రమాదానికి దూరంగా ఉండొచ్చంటున్నారు నిపుణులు.క్యాబేజీ.. ఏ,సీ,డీ విటమిన్లతోపాటు ఇండోల్–3–కార్బినోల్, యాంటీ ఆక్సిడెంట్స్ ఇందులో పుష్కలంగా ఉంటాయి. ఇవి యాంటీ ఏజింగ్ సమస్యను దరి చేరనివ్వవు. క్యాబేజీలోని బీటా కెరోటిన్ చర్మాన్ని ఆరోగ్యంగా మెరిపిస్తుంది.ద్రాక్ష.. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ద్రాక్షను రోజూ తీసుకోండి. ఫ్రీరాడికల్స్‌తో పోరాడి చర్మకణాలను నిత్యం ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి. మెరుగైన రక్తప్రసరణకు తోడ్పడి చర్మానికి సాగే గుణాన్నిస్తాయి.టొమాటో.. సి విటమిన్, లైకోపిన్ సహా యాంటీఆక్సిడెంట్స్ ఇందులో నిండుగా ఉంటాయి. ఇవి ము ఖంపై ముడతలు, గీతలను త్వరగా రానివ్వవు. ముఖచర్మాన్ని పొడారనివ్వకుండా ఆరోగ్యంగా, తేమగా ఉంచుతాయి. యాంటీ ఏజింగ్‌కు టొమాటో ఔషధంలా పనిచేస్తుంది.బ్లూబెర్రీ.. యాంటీ ఆక్సిడెంట్స్, సి, ఈ విటమిన్లు మెండుగా ఉండే ఈ పండ్లు ముఖచర్మానికి మృదుత్వాన్ని అందిస్తాయి. వాతావరణ కాలుష్యం, సూర్యరశ్మి నుంచి చర్మాన్ని సంరక్షించడమే కాకుండా, హైపర్ పిగ్మెంటేషన్ సమస్యను దరిచేరనివ్వవు. సాల్సిలిక్ యాసిడ్ సమృద్ధిగా ఉండి, చర్మంలోని మృతకణాలను బయటకు పంపుతుంది. ఈ పండ్లలోని సి విటమిన్, యాంతోసయానిన్ శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తికి తోడ్పడి చర్మానికి సాగే గుణాన్ని అందిస్తుంది. వీటిలోనూ.. చేపలు, గుడ్లు, వెల్లుల్లి, సిట్రస్ ఫలాలను రోజూ ఆహారంలో తీసుకుంటే వీటిలో పుష్కలంగా ఉండే కొల్లాజెన్ గుణాన్నిస్తుంది. ఆకుకూరల్లో నీటిశాతం ఎక్కువగా ఉండటంతో ఇవి చర్మకణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. తాజాగా మెరిసేలా చేసి ముందస్తు వృద్ధాప్యఛాయలను నిరోధిస్తాయి.



# నొప్పులు తగ్గించే యూకలిప్టస్!

సీజన్ మారగానే ముక్కు అదే పనిగా కారడం, దగ్గూ... ఒళ్లు నొప్పులు వంటివి ఇబ్బంది పెడుతుంటాయి. ఇలాంటప్పుడు చిన్న ఇబ్బందికే మాత్రలు వేసుకోవడం ఎందుకు అనుకునేవారు ఈ యూకలిప్టస్ ఆయిల్‌ని వాడి చూడండి... ముక్కు అదే పనిగా కారడం...లేదా దిబ్బడేయడం వంటివి జరిగితే కొబ్బరినూనెలో మూడుచుక్కల యూకలిప్టస్ నూనె కలిపి ఛాతీకీ, ముక్కుకు రాసుకుని పడుకుంటే ఉపశమనం లభిస్తుంది. ఈ నూనెని నేరుగా చర్మంపై రాస్తే ఆ మంటకి చర్మం కందిపోతుంది కాబట్టే ఇలా కొబ్బరి నూనె కలిపి రాయడం. కేవలం కొబ్బరి నూనె అనే కాదు రసాయనాలు లేని ఏ నూనెతో అయినా యూకలిప్టస్ గాఢతని తగ్గించుకోవచ్చు. ఒళ్లంతా నొప్పులూ, మెడనొప్పీ, కండరాలు పట్టేయడం వంటివి ఉన్నప్పుడు బాదం నూనెలో రెండు చుక్కల యూకలిప్టస్ నూనెని కలిపి నొప్పులున్న ప్రాంతంలో రుద్దితే నొప్పి నుంచి ఉపశమనం దొరుకుతుంది. లేదంటే స్నానం చేసే నీళ్లల్లో రెండు చుక్కలు కలిపి చేయండి. ఉపశమనం లభిస్తుంది. ఒత్తిడిగా ఉన్నా, తలనొప్పి వేధిస్తున్నా రెండు చుక్కలు జేబురుమాల్లో వేసుకుని వాసన చూడండి. ఇట్టే మాయమవుతాయి. అయితే, ఏ పని చేసినా మితంగా చేయాలనే సూత్రం మరిచిపోవద్దు.

# మరకలు పోగొట్టే పంచదార



ఆహారపదార్థాలకు తీపి తెచ్చే పంచదారంటే మెచ్చనిది ఎవరు? కానీ, దీన్ని ఆహారంలో ఎంత తక్కువ వాడితే అంత మంచిదంటారు వైద్యులు.మరి దీన్ని కొంచెం వినియోగిస్తే చాలు...మరెన్నో ప్రయోజనాలూ ఉన్నాయని మీకు తెలుసా? అవేంటంటే... పూలవాజుల్లో నీళ్లు మార్చిన ప్రతిసారీ ఆ నీళ్లలో పావుకప్పు పంచదార కూడా కలిపితే పూలు వాడిపోకుండా తాజాగా ఉంటాయి. బేక్ చేసిన బిస్కెట్లూ, పఫ్‌లు నిల్వ చేస్తుంటే ఆ డబ్బాలో ఓ చిన్నమూటలో పంచదారని వేసి పెట్టండి. పదార్థాలు నిల్వ వాసన రాకుండా ఉంటాయి. గడ్డిజాతి మొక్కల్ని(పోర్ట్యులాకా, లెమన్‌గ్రాస్, వీట్‌గ్రాస్)వంటివి పెంచేటప్పుడు మొదట్లో కొద్దిగా పంచదారని వేయండి. చక్కగా ఏపుగా ఎదుగుతాయి. దుస్తులపై పడ్డ ఆకు మరకలు పోవాలంటే గోరువెచ్చని నీళ్లలో పంచదారని కలిపి ఆ నీళ్లని మరకపై చిలకరించి పావుగంటపాటు వదిలేయాలి. కాసేపటికి సబ్బుతో ఉతికేస్తే మరక మాయమవుతుంది. చేతికంటిన మొండి గ్రీజు మరకలు పోవాలంటే... కొద్దిగా పంచదార చల్లుకుని తర్వాత సబ్బుతో కడిగేసుకుంటే సరి. సులువుగా వదులుతుంది.

# పండ్లు ఎలా తినాలి? : పండ్లను తినేటప్పుడు ఇలాంటి పొరపాట్లు అస్సలు చేయకండి..



పండ్లను సర్వ్ చేయడం ఆరోగ్యానికి మంచిదని తెలిసిందే. పండ్లు శరీరానికి పోషకాలను అందిస్తాయి. సహజసిద్ధంగా లభించే పండ్లలో అనేక పోషక గుణాలున్నాయి. రకరకాల పండ్లను తీసుకోవడం శరీరానికి ఎంతో అవసరం. విటమిన్లు పుష్కలంగా ఉండే పండ్లు జీర్ణక్రియను సులభతరం చేస్తాయి.కొన్ని పండ్లకు చర్మం రంగును తగ్గించి, వయస్సుతో వచ్చే ముడతలను నివారించే శక్తి కూడా ఉంది. అందుకే జబ్బు వస్తే పండ్లు తినమని వైద్యులు సూచిస్తుంటారు. మరికొందరు పండ్లను ఏదో ఒక విధంగా తింటారు.కొందరు పండ్లను పచ్చిగా తింటారు. మరికొందరు జ్యూస్, మిల్క్ షేక్ తాగుతారు. పండు నుండి లభించే పండులో ఎటువంటి మార్పు లేదు, అది ఎంత సేవించినప్పటికీ. అయితే, మనం పండ్లను సరిగ్గా తినకపోతే, అది అందించే విటమిన్లను మనం కోల్పోతామని మీకు తెలుసా? అవును, పండ్లు యొక్క ఆరోగ్య ప్రయోజనాలను పెంచడానికి, మనం వాటిని సరిగ్గా తినడం చాలా ముఖ్యం.సరిగ్గా తినకపోతే మనం కూడా తినలేం. కాబట్టి పండ్లు సరిగ్గా తినడం ఎలా? సరైన మార్గం ఏమిటి? ప్రయోజనాలు ఏమిటి? దానికి సంబంధించిన పూర్తి సమాచారం ఇదిగో.ఈ 4 తప్పులు పండు యొక్క ప్రయోజనాలను ప్రభావితం చేస్తాయి!

**1. మిక్సింగ్ మరియు తినేటప్పుడు దీన్ని గుర్తుంచుకోండి!**

వివిధ పండ్లను మిక్స్ చేసి తినేటప్పుడు కాంబినేషన్ సరిగ్గా ఉండాలి. అవును, తీపి పండ్లను సిట్రిక్ పండ్లతో కలపకుండా తినడం మంచిది. మిక్స్‌డ్ ఫ్రూట్స్ తింటుంటే తీపి పండ్లను మాత్రమే ఎంచుకోవాలి. మీరు పుల్లని పండ్లు తింటే, పుల్లని పండ్లు మాత్రమే తినండి. ఎందుకంటే ఒక్కో పండు మీ పొట్టలో వివిధ జీర్ణ రసాలను విడుదల చేస్తుంది. ఉదాహరణకు, పైనాపిల్ మరియు నారింజను మామిడితో ఎప్పుడూ కలపకూడదు. పుచ్చకాయతో కలిపిన ఏ పండ్లను తినవద్దు. ఎందుకంటే పుచ్చకాయ పండులో నీటిశాతం ఎక్కువగా ఉండడంతో పాటు త్వరగా జీర్ణమయ్యే శక్తిని కలిగి ఉంటుంది.పుచ్చకాయ పండులో ఉన్నంతగా జీర్ణమయ్యే శక్తి మరే పండులోనూ లేదు. కాబట్టి మీరు పుచ్చకాయ తినాలనుకుంటే, దానిని మాత్రమే తినండి. కలవకండి.అన్నవాహిక క్యాన్సర్ లక్షణాలు ఏమిటి? ఈ క్యాన్సర్‌కు కారణమేమిటి?అన్నవాహిక క్యాన్సర్ లక్షణాలు ఏమిటి? ఈ క్యాన్సర్‌కు కారణమేమిటి?

**2. పండ్ల కోసం ఉప్పు–చాట్ మసాలాను ఉపయోగించవద్దు!**

ఇప్పుడు నగరాల్లో ప్రతిచోటా మీరు పండు బండ్లను కనుగొనవచ్చు. రుచిగా ఉండేందుకు చాట్ మసాలా, ఉప్పు కలుపుతారు. చాలా మంది ఫ్రూట్ బౌల్ ప్రేమికులు ఈ కలయికను ఇష్టపడతారు. అయితే మీకు ఒకటి తెలుసా? ఇలా ఉప్పు మరియు చాట్ మసాలా పండు శరీరానికి మంచిది కాదు. అవును, పండులో ఉప్పు కలపడం వల్ల వెంటనే పండు నుండి నీరు విడుదలవుతుంది. ఈ నీరు పండ్ల నుండి పోషకాలను వేరు చేస్తుంది. అందువలన, ఉప్పు కలిపిన పండు విటమిన్లు లేకుండా తింటారు. అలాగే ఉప్పు, చాట్ మసాలాలో ఉండే సోడియం మన శరీరంలో నీరు నిలుపుకునేలా చేయడం వల్ల కిడ్నీలకు మంచిది కాదు. కాబట్టి మీరు పండ్లను తినేవారైతే, దానికి ఎప్పుడూ ఉప్పు మరియు చాట్ మసాలా వేయకండి. ఇది మీ ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.

**3. రాత్రి భోజనం తర్వాత పండ్లు తినవద్దు!**

భోజనం తర్వాత పండ్లు తినడం మంచిది. భోజనం చేసిన తర్వాత పండు తినాలని మనసు చెబుతోంది. ఇంకెప్పుడూ ఇలా చేయవద్దు. ఎందుకంటే భోజనం తర్వాత పండ్లు తింటే అది జీర్ణక్రియపై ప్రభావం చూపుతుంది. పండ్లలోని చక్కెర కంటెంట్ కార్బోహైడ్రేట్లు మరియు ప్రోటీన్లతో పులియబెట్టి, జీర్ణక్రియ ప్రక్రియను నెమ్మదిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థపై చాలా ఒత్తిడిని కలిగిస్తుంది. కాబట్టి ఈ సమయంలో మీరు కడుపు నొప్పి మరియు ఇతర సమస్యలతో బాధపడవచ్చు. కాబట్టి భోజనం చేసిన వెంటనే పండ్లు తినడం మంచిది కాదు. పండ్లు తినడానికి ఉత్తమ సమయం కనీసం 30 నిమిషాల నుండి ఒక గంట భోజనం తర్వాత మరియు ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో.

**4. పండు కోసిన తర్వాత కడగవద్దు!**


పండ్లను కత్తిరించిన తర్వాత వాటిని ఎప్పుడూ కడగాలి. పండ్లు మరియు కూరగాయలను తినడానికి ముందు కడగడం మంచిది, కోసిన తర్వాత ఎప్పుడూ. కోసిన తర్వాత పండును కడిగితే అందులోని విటమిన్లు, మినరల్స్ కూడా కొట్టుకుపోతాయి. కాబట్టి పండు ఉపయోగించేటప్పుడు ఈ పొరపాట్లు చేయకండి.

**5. పండు కోసం ఇతర ఆలోచనలు!**

ఇది కాకుండా, ఉదయం తర్వాత పండు తినే సమయం మధ్యాహ్నం. అంటే కొన్ని కారణాల వల్ల మీరు ఉదయం పండు తినలేకపోతే, మధ్యాహ్నం మాత్రమే తినవచ్చు. ఉదయాన్నే పండ్లు తినడం చాలా మంచిది. మీరు నిత్యం వ్యాయామం చేసే వారైతే, వ్యాయామానికి అరగంట ముందు పండ్లను తినడం వల్ల వ్యాయామానికి కావాల్సిన శక్తి, నీరు అందుతాయి. ఇది మీ వ్యాయామాన్ని మరింత ప్రభావవంతంగా చేస్తుంది.

# పొట్ట తగ్గాలంటే.. ఇవి..!

వ్యాయామం చేయకపోవడం, జీవనశైలిలో మార్పుల నేపథ్యంలో బరువుతో పాటు పొట్ట కూడా పెరుగుతుంది. అలాంటప్పుడు కొవ్వు పదార్థాలు తగ్గించడం మాత్రమే కాదు.. కొన్ని పదార్థాలను రోజూ తీసుకోవాలి.వాటిలోని పోషకాలు పొట్ట చుట్టూ కొవ్వు పేరుకోకుండా చూస్తాయి.మోనోశ్యాచురేటెడ్ ఫ్యాట్స్ శరీరంలో కొవ్వును కరిగించే శక్తిని పెంచుతాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. వీటివల్ల శరీరంలో నీరు కూడా పేరుకోకుండా ఉంటుంది. ఆ పోషకాలు అందాలంటే బాదంతో పాటు ఇతర నట్స్ కూడా తినాలి.ఉదయం పూట నూనెతో చేసిన అల్పాహారాలకు బదులుగా ఓట్స్‌కి ప్రాధాన్యం ఇవ్వాలి. తద్వారా జీవక్రియల రేటు వృద్ధి అవుతుంది. రక్తంలో చక్కెర స్థాయులు అదుపులో ఉంటాయి. తక్షణ శక్తి అంది ఎక్కువ సమయం ఆకలి వేయదు. దీనిలోని పీచు కూడా జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. ఓట్స్ తీసుకునేటప్పుడు అందులో చక్కెరకు బదులుగా ఏవైనా తాజా పండ్ల ముక్కలు, రసాలు కలిపితే సహజ చక్కెర్లు అందుతాయి. పొట్ట వస్తుందనే భయం కూడా ఉండదు.మాంసకృత్తులు అధికంగా అందించే గుడ్డు పొట్ట చుట్టూ ఉండే కొవ్వుని కరిగించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా తెల్లసొన తీసుకోవడం వల్ల బి12, డి విటమిన్లు, ఒమేగా–3 ఫ్యాటీ ఆమ్లాలు శరీరానికి అధికంగా అందుతాయి. ఇవి బరువు తగ్గడంలో కీలక పాత్ర పోషిస్తాయి. దీనివల్ల ఎముక సాంద్రత పెరుగుతుంది. గుండె పని తీరు కూడా మెరుగవుతుంది.





# సీఎం నిధికి ప్రభాస్ - బన్ని విరాళాలు



తెలుగు రాష్ట్రాల్లో వరద బాధితులకు టాలీవుడ్ నుంచి విరాళల వరద కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లో వరద బాధితులకు టాలీవుడ్ నుంచి విరాళల వరద కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే చిత్ర పరిశ్రమ నుంచి దాతలు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. హీరోలు, దర్శకులు, నిర్మాతలు ఎత్తున విరాళాలు ప్రకటిస్తున్నారు. తాజాగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తెలుగు రాష్ట్రాలకు రెండు కోట్లు విరాళం ప్రకటించారు. ఏపీకి కోటి..తెలంగాణాకి కోటి రూపాయలు చొప్పున కేటాయించారు. అలాగే వరదలకు గురైన ప్రాతాల్లో ప్రజలకి భోజనాలు, మంచి నీళ్ల ప్రభాస్ ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. దీంతో ప్రభాస్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మా బాహుబలి దాతృహృదయం అంటూ పోస్టులు పెడుతున్నారు. మీరు మా పాలిట దేవుడు అంటూ కీర్తిస్తున్నారు. ఇటీవల కేరళ విపత్తుకి కూడా డార్లింగ్ రెండు కోట్ల విరాళం ఇచ్చిన సంగతి తెలిసిందే.అలాగే ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ విరాళం ప్రకటించారు. ఈ మేరకు అల్లు అర్జున్ తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసారు. సోషల్ మీడియాలో.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వర్షాల వల్ల ఏర్పడిన నష్టాలు చూసి నేను ఎంతో బాధపడ్డాను. ఇలాంటి విపత్తర సమయంలో నేను రెండు రాష్ట్రాల సీఎం రిలీఫ్ ఫండ్స్ కి కలిపి ఒక కోటి రూపాయలు డొనేట్ చేస్తున్నాను. అందరూ బాగుండాలని కోరుకుంటున్నాను అని పోస్ట్ పెట్టారు. దీంతో బన్నీని అభిమానులు, నెటిజన్లు అభినందిస్తున్నారు. కష్టకాలంలో తోడున్న మా హీరోకి ప్రత్యేక కృతజ్ఞతలు అంటూ పోస్టులు పెడుతున్నారు. ఇప్పటికే చిరంజీవి, బాలకృష్ణ, పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్, మహేష్, విశ్వక్ సేన్, సిద్ధూ జొన్నలగడ్డ, నటి అనన్య నాగళ్ళ రెండు తెలుగు రాష్ట్రాలకు భారీగా విరాళాలు అందించిన సంగతి తెలిసిందే. బాధితుల్ని ఆదుకోవాలని వారి అభిమానులకు కూడా పిలుపునిచ్చారు.

# చూపులతో కవ్విస్తున్న ఇస్మార్ట్ బ్యూటీ

2015 లో వజ్రకాయ అనే కన్నడ సినిమా తో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ నభా నటేష్. తెలుగు లో ఈ అమ్మడు సుధీర్ బాబు హీరోగా నటించిన 'నన్ను దోచుకుందువటే' సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమా మంచి మార్కులు తెచ్చి పెట్టడంతో వరుస ఆఫర్లు వచ్చాయి. ఇస్మార్ట్ శంకర్ సినిమాతో మంచి విజయాన్ని సొంతం చేసుకుని టాలీవుడ్ లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మారుతుందని అంతా భావించారు. కానీ ప్రస్తుతం ఈ అమ్మడు పెద్దగా సినిమాలు చేయడం లేదు. ఈమెకు ఆఫర్లు పెద్దగా వస్తున్న దాఖలాలు కూడా కనిపించడం లేదు. అయినా కూడా ఎప్పటికప్పుడు అందాల ఆరబోత కారణంగా వార్తల్లో నిలుస్తోంది.

పెళ్లెప్పుడంటే.. అయిపోయిందంటూ రష్మిక ట్విస్ట్ నభా నటేష్ తాజాగా షేర్ చేసిన ఫోటోలు నెటిజన్స్ ను కవ్విస్తున్నాయి. ఈ అమ్మడి కొరికేసే చూపులు మతి పోగొడుతున్నాయి అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మరీ ఇంతగా కవ్విస్తూ ఉంటే తట్టుకోగలమా అంటూ నభా నటేష్ ను సరదాగా కోప్పడుతున్నారు. క్లీ వేజ్ షో తో డిఫరెంట్ ఔట్ ఫిట్ లో ఈ అమ్మడి అందాల ఆరబోతకు ఎంతటి వారైనా ఫిదా అవ్వాల్సిందే. ఇంతటి అందం కలిగి ఉన్న ఈ అమ్మడికి పాపం ఎందుకు సినిమాల్లో ఎక్కువగా ఆఫర్లు రావడం లేదో అర్థం కావడం లేదని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫోటోలు చూసిన తర్వాత అయినా ఫిల్మ్ మేకర్స్ ఆఫర్లు ఇస్తారేమో చూడాలి.

# నాని నెక్ట్స్ ప్లాన్..




వైలెంట్ గానే.. నేచురల్ స్టార్ నాని 'సరిపోదా శనివారం' సినిమాతో మరో సక్సెస్ ని తన ఖాతాలో వేసుకున్నారు నేచురల్ స్టార్ నాని 'సరిపోదా శనివారం' సినిమాతో మరో సక్సెస్ ని తన ఖాతాలో వేసుకున్నారు. ఈ మూవీ ఇప్పటికే బ్రేక్ ఈవెన్ టార్గెట్ ని అధికమించినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు 70 కోట్లకి పైగా గ్రాస్ కలెక్షన్స్ ని వరల్డ్ వైడ్ గా అందుకుందంట. ఐదో రోజైన సోమవారం వీకెండ్ తో పోల్చుకుంటే కలెక్షన్స్ తగ్గాయి. అయితే ఈ వీక్ డేస్ లో నిలకడగా కలెక్షన్స్ అందుకోగలిగితే 100 కోట్ల మార్క్ ని క్రాస్ చేస్తుందని ట్రేడ్ పండితులు అంటున్నారు. నిజానికి వీకెండ్ లో ఈ సినిమా కలెక్షన్స్ జోరు చూస్తే కచ్చితంగా దసరా మూవీ కలెక్షన్స్ రికార్డ్ ని చాలా ఈజీగా బ్రేక్ చేస్తుందని అంచనా వేశారు. అయితే తెలుగు రాష్ట్రాలలో తుఫాన్, వరదల ప్రభావం సరిపోదా శనివారం కలెక్షన్స్ పైన గణనీయంగా పడినట్లు తెలుస్తోంది. ఈ ఇంపాక్ట్ ఓవరాల్ గ్రాస్ లో కనిపిస్తోంది. ఇదిలా ఉంటే సరిపోదా శనివారం సినిమా తర్వాత నాని ఏ సినిమా చేస్తాడనే ప్రశ్న చాలా రోజుల నుంచి వినిపిస్తోంది. శ్రీకాంత్ ఓదేల దర్శకత్వంలో ఒక సినిమాకి నాని గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. అలాగే హిట్ ఫ్రాంచైజ్ లో పార్ట్ 3 ప్రీప్రొడక్షన్ వర్క్ కూడా మొదలైంది. శైలేష్ కొలను హిట్ 3 కథ పైన వర్క్ చేస్తున్నారు. ఈ రెండింటిలో నాని ఏ సినిమాని ముందు స్టార్ట్ చేస్తాడో చూడాలనే ఆసక్తి అందరిలో నెలకొంది. అయితే సరిపోదా శనివారం మూవీ ప్రమోషన్స్ లోనే శ్రీకాంత్ ఓదేల ప్రాజెక్ట్ 2025లో మొదలవుతుందని నాని క్లారిటీ ఇచ్చారు. దీనిబట్టి నాని వెంటనే హిట్ ఫ్రాంచైజ్ లో పార్ట్ 3ని సెట్స్ పైకి తీసుకొని వెళ్ళబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. త్వరలో దీనిపై అధికారిక ప్రకటన రావొచ్చని భావిస్తున్నారు. ఈ హిట్ 3లో నాని పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా కనిపించబోతున్నారు. ఇందులో చాలా వైలెంట్ సీక్వెన్స్ ఉండబోతున్నాయంట. ఇప్పటికే నాని ఆ విషయాన్ని సరిపోదా శనివారం మూవీ సక్సెస్ మీట్ లో చెప్పుకొచ్చారు. నా నెక్ట్ సినిమాకు చిన్న పిల్లలు దూరంగా ఉండాల్సిందేనని చెప్పడంతో సినిమాలో ఊచకోత పక్కా అని అర్థమవుతుంది హిట్ 3 సినిమాని వీలైనంత వేగంగా కంప్లీట్ చేసి 2025 మార్చి లేదా ఏప్రిల్ నెలలో ప్రేక్షకుల ముందుకి తీసుకొచ్చే ప్లాన్ లో నాని ఉన్నారంట. హిట్ ఫ్రాంచైజ్ లో అత్యధిక బడ్జెట్ తో పార్ట్ 3 తెరకెక్కబోతున్నట్లు తెలుస్తోంది. త్వరలో ఈ సినిమాకి సంబందించిన అఫీషియల్ ఎనౌన్స్ మెంట్ వచ్చే ఛాన్స్ ఉందని భావిస్తున్నారు. నాని కెరియర్ లో ఫస్ట్ టైం పోలీస్ ఆఫీసర్ గా ఈ చిత్రంలో కనిపించబోతున్నాడు. అందుకే నాని ఫ్యాన్స్ ఈ సినిమాపై ప్రత్యేక ఆసక్తి చూపిస్తున్నారు.

# అహింస ఎఫెక్ట్.. రాక్షస రాజు పరిస్థితి ఏంటి?



దర్శకుడు తేజ ఒకప్పుడు సూపర్ డూపర్ సక్సెస్ లను దక్కించుకున్నాడు. కానీ ఇప్పుడు పరిస్థితులు వేరుగా ఉన్నాయి. ఆయన దర్శకత్వంలో వచ్చిన సినిమాల్లో ఏ ఒక్కటి కూడా సక్సెస్ అవ్వట్లేదు. ఆ మధ్య నేనే రాజు నేనే మంత్రి కాస్త పర్వాలేదు అనిపించినా ఆయన నుండి వచ్చిన ప్రేమ కథ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడుతున్నాయి.తేజ దర్శకత్వంలో తాజాగా వచ్చిన అహింస ఫలితం కూడా అసంతృప్తిగానే ఉంది. దగ్గుబాటి ఫ్యామిలీ నుంచి అభిరామ్ ను హీరోగా పరిచయం చేస్తూ తేజ ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చాడు. కొన్ని కారణాల వల్ల ఆలస్యం అయిన అహింస సినిమా ఎట్టకేలకు ప్రేక్షకుల ముందుకు వచ్చింది.కథ నాసిరకంగా ఉండటంతో పాటు కథనంలో కొత్తదనం లేకపోవడం ఇంకా అనవసర పాత్రలు ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే సినిమాలో లోపాలు ఉన్నాయి అంటూ రివ్యూవర్స్ సినిమాను ఓ రేంజ్ లో ఏకి పారేయడం జరిగింది. తేజ అహింస సినిమా తో సక్సెస్ అయితే వెంటనే రానాతో రాక్షస రాజు సినిమా మొదలు అయ్యి ఉండేది.రాక్షస రాజు సినిమా ను రానా హీరోగా చాలా కాలం క్రితమే మొదలు పెట్టాలని తేజా భావించాడు. కానీ ఇప్పటి వరకు కొన్ని కారణాల వల్ల వాయిదాలు పడుతూ వచ్చింది. మొన్న అహింస సినిమా యొక్క పబ్లిసిటీ కార్యక్రమాల్లో భాగంగా తేజ మాట్లాడుతూ రానా తో రాక్షస రాజు సినిమాను చేయబోతున్నట్లుగా ప్రకటించాడు.అహింస సినిమా ప్రమోషన్ కోసం ఆ ప్రకటన చేసినట్లుగా కాకుండా కాస్త సీరియస్ గానే రానా కూడా ఆ సినిమా పట్లా ఆసక్తిగా ఉన్నట్లుగా ప్రకటన చేయడం జరిగింది. కానీ అహింస సినిమా ఫలితం తర్వాత రాక్షస రాజు సినిమా పరిస్థితి ఏంటో అర్థం కావడం లేదు అంటూ ఇండస్ట్రీలో కొందరు సీనియర్ మీడియా ప్రతినిధులు మాట్లాడుకుంటున్నారు. రాక్షస రాజు సినిమాను సురేష్ బాబు తన సొంత బ్యానర్ లో నిర్మించాలని భావించాడు. ఇప్పుడు చిన్నబ్బాయి అహింస ఫలితం కారణంగా పెద్దబ్బాయి రాక్షస రాజు సినిమా ను చేస్తాడా లేదా తెలియాలంటే మరికొన్ని రోజులు వెయిట్ చేయాల్సి ఉంది. తేజ స్క్రిప్ట్ తో సురేష్ బాబును నూరు శాతం సంతృప్తి పరచాలని అవసరం ఉంది. అప్పుడు కానీ సినిమా పట్టాలెక్కే అవకాశాలు ఉన్నాయి.



# మరో రెండేళ్లలో విజయ్ దేవరకొండ పెళ్లి ఖరూ!

విజయ్ దేవరకొండ వివాహానికి వెళాయేనా? పెళ్లి విషయంలో యంగ్ హీరో ఆలోచన మారిందా? అంటే అవుననే తెలుస్తోంది. రెండేళ్ల క్రితం పెళ్లి ఎప్పుడు చేసుకుంటారంటే? ఇప్పట్లో చేసుకోనని...ధాంపత్య జీవితంలో ఒడిదుడుకుల గురించి పెద్ద లెక్చర్ ఇచ్చాడు. తనకంటే ముందే తన తమ్ముడు ఆనంద్ దేవరకొండ పెళ్లి అవుతుందని... ఆ తర్వాత అన్ని అనుకూలిస్తే చేసుకుంటాను లేకపోతే లేదనపేసాడు. అయితే యంగ్ హీరో జీవితంలో కొన్ని సంఘటనలు మార్పులు తీసుకొచ్చినట్లు కనిపిస్తుంది. తన స్నేహితులు కొందరు పెళ్లి చేసుకుని వైవాహిక జీవితంలో సంతోష గడియల గురించి తనతో చెప్పుకొచ్చారుట. పెళ్లి పై తనకుండే అయిష్టాన్ని ఆ రకంగా కొంతవరకూ దూరం చేసినట్లు తెలిపాడు. అలాగే ప్రస్తుతం 'ఖుషీ' సినిమాలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో విజయ్ కి జోడీగా సమంత నటిస్తోంది. జపాన్..చైనా నుంచి 'జైలర్' కోసం జంటలు! రొమాంటిక్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతోన్న చిత్రంలో విజయ్ మంచి భర్త పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. ప్రేమించిన సమంతని పెళ్లాడి ధాంపత్య జీవితం గురించి సినిమా ద్వారా కూడా తెలియని కొన్ని విషయాలు తెలుసుకున్నట్లు విజయ్ మాటల్ని బట్టి తెలుస్తోంది. ఇలా స్నేహితులు..ఖుషీ సినిమా విజయ్ వ్యక్తిగత జీవితంలో కొన్ని రకాల మార్పులు తీసుకొచ్చినట్లు చెప్పొచ్చు. ఇప్పుడు పెళ్లి ఎప్పుడు చేసుకుంటారు? అంటే చేసుకోను..చూద్దాం అనే మాటలకు బధులుగా రెండు.. మూడేళ్లలో పెళ్లి చేసుకుంటాని కాన్ఫిడెంట్ గా చెబుతున్నాడు. ఇప్పటికే కెరీర్ లో నిలదొక్కుకున్నాడు. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చి నిరూపించుకున్నాడు.స్టార్ గా ఇంకా బోలెడంత లైఫ్ ఉంది. వివాహం తర్వాత కెరీర్ ని దేదీప్యమానంగా ముందుకు సాగించే ప్రణాళిక విజయ్ వద్ద ఉన్నట్లు కనిపిస్తుంది. వివాహం చేసుకోని కొందరు తమ అనుభవాలు పాఠాల రూపంలో చెబుతుంటే? వివాహంపై ఆశలు పుట్టడం సహజం. విప్లవ చిత్రాల దర్శకుడు ఆర్ . నారాయణమూర్తి కూడా పెళ్లి చేసుకోకుండా తప్పు చేసానని చాలా సందర్భాల్లో అన్నారు. వయసులో ఉన్నప్పుడు...వయసు ముదిరిన తర్వాత జీవితానికి ఓ తోడు కావాలని..అది భార్య రూపంలో అయితేనే! ఆ జీవితం పరిపూర్ణం అవుతుందని ఆయన తనదైన శైలిలో చెప్పే ప్రయత్నం చేసారు.

# ఒక్క పోస్టర్ తోనే మంట పట్టేశారుగా ఈ పోస్టర్?




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ అండ్ పవర్?ఫుల్? మూవీ 'ఓజీ. టాలీవుడ్ స్టైలిష్ డైరెక్టర్ సుజీత్ ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. దీనిపై పవన్ ఫ్యాన్స్?లో, ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి అదిరిపోయే క్రేజీ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. సినిమా నుంచి పవన్ కళ్యాణ్?కు సంబంధించిన అప్డేట్?ను ఆయన పుట్టినరోజు సందర్భంగా(సెప్టెంబర్ 2న) రిలీజ్ చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఓ స్పెషల్? పోస్టర్?ను కూడా విడుదల చేశారు. జపాన్..చైనా నుంచి 'జైలర్' కోసం జంటలు! ఈ పోస్టర్?లో ముంబయిలోని ఒక పెద్ద భవంతి ముందు అర్ధరాత్రి వేళ కొంతమంది శత్రువులను చంపి.. అక్కడి నుంచి తన అనుచరులతో కలిసి వెళ్తున్నట్లుగా పవన్?ను వెనక నుంచి చూపించారు. "లొకేషన్ : చర్చ్‌గేట్ , సౌత్ బొంబాయి, టైమ్: 2.19 (ఏ.ఎం.), రైన్‌ఫాల్ డెన్సిటీ: 24 ఎం.ఎం, బ్లడ్ ఫ్లో డెన్సిటీ: 32 ఎం.ఎం, వెపన్స్ యూజ్డ్: అంటూ డీటైల్స్?ను పోస్టర్?పై వెల్లడించారు. "హీట్ వేవ్?ను ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉండండి. (అగ్ని తుపాన్ వస్తోంది)" అంటూ క్యాప్షన్ రాసుకొచ్చారు. డైరెక్టర్లు పాటలు రాయకూడదా? ఇంకా ఈ పోస్టర్?లో వర్షపు ధారను మించి ఎక్కువగా రక్తపు ధారను ఒరిజినల్ గ్యాంగ్?స్టర్? ఆకారంలో చూపించడం మరింత ఆసక్తిని పెంచింది. ఈ పోస్టర్? చూస్తుంటే సినిమాలో హీరో ఎలివేషన్ ఏ రేంజ్?లో ఉంటుందో అర్థమైపోతుంది. చిన్న పోస్టర్‌తోనే ఈ రేంజ్? ఎలివేషన్ ఇచ్చిన సుజీత్.. సినిమాలో భారీ స్థాయిలో ఎలివేషన్ ఇచ్చి ఉంటాడని పవన్ అభిమానులు అభిప్రాయపడుతున్నారు. ఇకపోతే ఈ సినిమా స్టోరీ జపాన్ – ముంబయి బ్యాక్‌డ్రాప్‌లో ఉండనుందని తెలిసింది. పవన్?కు జోడీగా హీరోయిన్ ప్రియా అరుళ్ మోహన్ కనిపించనుంది. బాలీవుడ్ స్టార్ ఇమ్రాన్ హష్మి, నటుడు ప్రకాశ్ రాజ్, అర్జున్ దాస్, శ్రియా రెడ్డి ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్?పై దానయ్య ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్?తో నిర్మిస్తున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 29(అక్షరం న్యూస్):** ఓదెల జిల్లా పరిషత్ పాఠశాలలో 2004 2005 విద్యా సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా ఓదెల మారుతి ఫంక్షన్ హాల్లో కార్యక్రమం నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరినొకరు పరిచయం చేసుకుంటూ తన పాత జ్ఞాపకాలను పంచుకుంటూ చదువుకున్న జ్ఞాపకాలను మర్చిపోకుండా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ సందర్భంగా తమకు విద్యా నేర్పిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానం చేసుకొని వారి యొక్క సేవలను కొనియాడారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఒకే పాఠశాలలో పదవ తరగతి వరకు చదువుకున్న మనమందరము ఎక్కడున్నా ఇలాంటి స్థాయిలో ఉన్న మన తోటి విద్యార్థులను మర్చిపోకుండా ఒక వేదికను ఏర్పాటు చేసి దాని ద్వారా మన కష్టసుఖాలను ఒకే దగ్గర పంచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని మన గురువులు మధ్య ఈ కార్యక్రమం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఒకరు ఒకరు ఒక్కొక్క హోదాలో పనిచేస్తున్నామని ఇలాంటి వేదిక అలంకరించినందుకు చాలా సంతోషంగా ఉందని ఎంత ఎదిగిన చదువు చెప్పిన గురువును కన్న తల్లిదండ్రులను ఉన్న ఊరును ఎప్పటికీ మరువకూడదని ఈ వేదిక ద్వారా తెలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు ఇదే తరుణంలో మనం గాని మన పిల్లలు కానీ ఎవరికి ఏ కష్టం వచ్చినా ఒకే తాటిపై వచ్చి తోటి స్నేహితులు కష్టాలు మన కష్టంగా భావించుకుంటే అంతకంటే పరమార్ధం ఇంకొకటి లేదని స్నేహితులను సంపాదిస్తే అవి కడదాకా ఉంటాయని ఆపదలో అయినా సంబరాలలో అయినా గుర్తుకు వస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గిరిధర్ ప్రభాకర్ వాసు చంద్ర కిరణ్ ఉమాదేవి లను ఘనంగా సన్మానించి ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్సీకు ఘన సన్మానం..



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 29 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికైన అమీర్ అలీఖాన్ పలు ప్రైవేట్ కార్యక్రమాలలో పాల్గొనటానికి ఖమ్మం విచ్చేసిన సందర్భంగా వారు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ కు విచ్చేసినారు. ముందుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లు సన్మానం చేశారు. అనంతరం జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో మైనారిటీ సోదరులు ఘనసన్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్,గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ ఎమ్మెల్సీ అలీఖాన్ గారు పలు సోషల్ కార్యక్రమాలు నిర్వహించారని వారి సేవలు గుర్తించి ఏఐసిసి అగ్రనేత రాహుల్ ఆదేశానుసారం వారికి ఎమ్మెల్సీ ఇవ్వటం జరిగినదని ఎమ్మెల్సీ అలీఖాన్ ఖమ్మం లో ముస్లి మైనారిటీల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అనంతరం అలీఖాన్ మాట్లాడుతూ హిందూ ముస్లిం భాయ్ భాయ్ అని నేను అన్ని వర్గాల పేద ప్రజలకు అందుబాటులో ఉంటానని పేద ప్రజలకు, బిసి, ఎస్ సి, ఎస్ టి, మైనారిటీ ప్రజలకు సేవలు అందిస్థానానియన్నారు. ఈ కార్యక్రమంలో పుచ్చకాయల,వీరభద్రం, మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ గౌస్, బి హెహెచ్ రబ్బాని, మిక్కిలినేని నరేందర్, షేక్ అబ్దుల్ రషీద్, మూడు ముంతల గంగరాజు యాదవ్, దర్జీ చెన్నరావు,వాసిమ్, ముక్రం, జహీర్ భాయ్,మహమూద్ ,పాషా, ముజాహిద్దీన్, ప్రతిభారెడ్డి, అంజనీ కుమార్, నాగరాజు, వేణు , యశ్వంత్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# మండలంలో సుడిగాలి పర్యటన చేసిన ఎమ్మెల్యే జారే







**- బాధితులకు పరామర్శ**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / దమ్మపేట మండలం/ సెప్టెంబర్ 29/ అక్షరం న్యూస్:**

ఇటీవల కాలంలో తుఫాను కారణంగా పిడుగుపాటుకు గురై ప్రమాదం పొందిన మండల పరిధిలోని జగ్గారం సమీప బూరుగుంపుకు చెందిన ఇద్దరి గిరిజన మహిళలను స్థానిక ఎమ్మెల్యే జారేఆదినారాయణ బాధితులకు వైద్యం అందించడమే కాక ఆదివారం స్వయంగా వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. శతాధిక వృద్ధురాలు బూదేమ్మను కలుసుకొని కొంతసేపుఆమెతో ముచ్చటించారు. అనంతరం మండల పరిధిలోని అనారోగ్యంతో మృతి చెందిన దశదినకర్మకు హాజరై వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతితెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో పాటు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, జారే అభిమానులు పాల్గొన్నారు.

# సదాశయ ఫౌండేషన్ సేవలు అభినందనీయం





**ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 29(అక్షరం న్యూస్) :** ఓదెల గ్రామంలో సదా ఆశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పొత్కపల్లి ఎస్సై జి అశోక్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా సదా ఆశయ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని అన్నారు ఈ సందర్భంగా ఉచిత కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు చేసి 300 వరకు కంటి పరీక్షలు చేసిన ఎల్విపి బృందాన్ని ఎస్సై అభినందించారు ఓదెల లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో ఎల్వీపీ సహకారంతో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించడం శు భపరిణామాలని ఎస్సై అశోక్ రెడ్డి అన్నారు అదేవిధంగా సదా ఆశయ ఫౌండేషన్ నేత్ర అవయవ శరీర దానాలపై కృషి చేస్తున్న ఎందరో బాధితులకు వెలుగు లు పంచడమే కాక ఉచిత వైద్య శిబిరాలు పర్యావరణ పరిరక్షణ తో పాటు రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ సమాజ సేవ చేయడం అభినందనీయమని అన్నారు.

అనంతరం మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాట్లాడుతూ సదా ఆశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి భీష్మ చారి సేవల వలన ఓదెల గ్రామపంచాయతీ రాష్ట్రంలోనే మంచి పేరు తెచ్చుకుందని కొనియాడారు ఈరోజు ఉచిత కంటి పరీక్ష శిబిరంలో 300 వరకు పరీక్షలు చేయగల అవసరమైన వారికి కంటి అద్దాలు శాస్త్ర శాస్త్ర చికిత్స కోసం సంబంధిత హాస్పిటల్కు పంపే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ భీష్మ చారి అల్లం సతీష్ కొండ్ర వేణు క్యాతం మల్లేష్ డాక్టర్ వెంకటేశ్వర్లు సంతోష్ నికిల్ సారంగం క్యాతం వెంకటేశ్వర్లు సాయి కృష్ణ ఎల్విపి నుండి డాక్టర్ సుబ్బారావు లోకేష్ కృష్ణ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు

## పోలీస్ అమరుల త్యాగాలు మరువలేనిదవి

**-సీఐ. ప్రకాష్ గౌడ్**



**చొప్పదండి /కరీంనగర్, సెప్టెంబర్ 29( అక్షరం న్యూస్ ):** పోలీస్ అమరుల త్యాగాలు చరిత్రపుటల్లో మరువలేనివని చొప్పదండి సిఐ ప్రకాష్ గౌడ్ అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాలలో చొప్పదండి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ అమరుల త్యాగాలు అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులను ప్రశంస పత్రాలను అందజేసి మాట్లాడారు. 1959లో చైనా భారత్ సరిహద్దుల్లో జరిగిన కాల్పుల్లో మన భారత దేశ ఆర్మీ జవాన్లు 20 మంది మృతి చెందారని వారి జ్ఞాపకార్థం అప్పటినుండి దేశవ్యాప్తంగా అమరవీరుల వారోత్సవాలను జరుపుకుంటున్నామని అన్నారు పోలీసుల పనితీరు దేశ రక్షణ సమాజంలో పోలీసుల పాత్ర ఏమిటనే విషయము విద్యార్థి దశలో వారికి అర్థం కావాలనే ఆలోచనతో వ్యాసరచన పోటీలను తమ చొప్పదండి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు. పోలీసులు 24 గంటలు విధులను నిర్వర్తిస్తారని గుర్తు చేశారు. కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల సాధన కోసం చట్టాన్ని పరిరక్షించడం కోసం పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు.పోలీసులు లేని సమాజాన్ని మనము ఊహించుకోలేమని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి చట్టాన్ని పరిరక్షించడం కోసం వారి వంతు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.విజేతలకు ప్రశంస పత్రాలను అందజేసి వారిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థి దశ నుంచే నిర్దేశిత లక్ష్యాలను ఏర్పరచుకొని తల్లిదండ్రుల ఉపాధ్యాయుల కలలను నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గొల్లపల్లి అనూష,ప్రిన్సిపల్ ఎల్ స్వాతి, వైస్ ప్రిన్సిపల్ పద్మజ దీప్తి,గురుకుల సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడామైదానంలో ఉన్న హైమాస్ట్ లైట్లను పునరుద్ధరించండి

**-కౌన్సిలర్ చేపూరి హేమ**



**చొప్పదండి/ కరీంనగర్ సెప్టెంబర్ 29 (అక్షరం న్యూస్ ):** చొప్పదండి పట్టణ కేంద్రలో ఉన్నటువంటి ఏకైన క్రీడామైదానం అయినటువంటి యూపీఎస్ గ్రౌండ్ లో ఉన్న హైమాస్ట్ లైట్ టవర్ లను పునరుద్ధరించాలని 4 వ వార్డ్ కౌన్సిలర్ చేపూరి హేమ చొప్పదండి మున్సిపల్ కమీషనర్ ను కోరినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ పరిధిలో గల ఏకైక క్రీడామైధానం అయిన యూపీఎస్ గ్రౌండ్ లో ప్రతినిత్యం ఉదయం, సాయంత్రం వందలాది మంది ప్రజలు వాకింగ్,వ్యాయామం చేస్తున్నారని, గ్రౌండ్ లో నాలుగు హైమాస్ట్ లైట్ టవర్స్ ఉన్నప్పటికి కేవలం రెండు టవర్స్ మాత్రమే పనిచేస్తుండటం తో పూర్తిగా వెలుతురు లేకపోవడంతో వాకర్స్ ఇబ్బంది పడుతున్నారని, వెంటనే మిగతా వెలగలని టవర్లను సత్వరమే పునరుద్దరించాలని మున్సిపల్ కమిషనర్ నాగరాజు ను కోరడం జరిగిందని ఆమె అన్నారు.

## ఈడి దాడులతో పొంగిలేటిని భయపెట్టలేరు

**- మండల కాంగ్రెస్ నాయకులు రాధాకృష్ణ**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం / సెప్టెంబర్ 29/ అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పేదలపాటి ఆశాజ్యోతి అయినా పొంగులేటి శీనన్న పై జరుగుతున్న ఈడి దాడులు పిరికిపందచర్యని ఇటువంటి ఉడత ఊపులకు భయపడే వ్యక్తి శ్రీనివాస్ రెడ్డి కాదని మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎరగొర్ల రాధాకృష్ణఅన్నారు. గత ఎన్నికలలో ఇటువంటి చర్యకే పాల్పడి అవమానం పాలన సంగతి ఆయన గుర్తు చేశారు. శీనన్న అంటే సమూహ శక్తి అని, ఆయన వెంట అభిమాన సైన్యమే ఉంటుందని ఈడీ దాడుల పేరిట ప్రత్యేకంగా ఒక వ్యక్తి టార్గెట్ చేయడం రాజకీయ కుట్రగా తేటతెల్లమవుతుందని కొండను ఢీకొనాలంటే కొమ్ములు విరుగుతాయని కేంద్ర ప్రభుత్వం గమనిస్తే వారికే మంచిదని రాధాకృష్ణ హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రంలోనే కీలక నాయకుడైన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని భయపెట్టగలిగితే రాష్ట్ర ప్రభుత్వమే తలవంచుతుందనే భావన సరైనది కాదని ఎంతటి ఘన విజయాన్ని సాధించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ సరియైన పాలన అందిస్తుందని రానున్న 10 సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదని ఇటువంటి ఈడి దాడులతో ఆయనను భయపెట్టాలని చూస్తే మీరే భయపడతారని కేంద్ర పార్టీ తొత్తులకు హెచ్చరికలు జారీ చేశారు.

## దమ్మపేట మండల జోన్ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/సెప్టెంబర్ 29 / అక్షరం న్యూస్ :** దమ్మపేట మండల జోనల్ ఆటల పోటీలు ఆదివారం మండల పరిధిలోని పార్కల గండి ఆశ్రమ పాఠశాలలో అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ ప్రారంభించారు. అనంతరం క్రీడలకు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను పరిచయం చేసుకున్నారు వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలలో కూడా అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందాలని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు తాను వెన్నంటి ఉంటానని హామీ ఇచ్చారు. తొలుత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి క్రీడలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు అడపా అనిల్ చౌదరి పరామర్శ...







**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 29 (అక్షరంన్యూస్):** తల్లాడ మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో పలు కుటుంబాలను ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి పరామర్శించారు.

వివిధ రోగములతో బాధపడుతున్న నూతనకల్ గ్రామానికి చెందిన నాయుడు రామారావు ను, పుచ్చకాయల రామానుజంమ్మ ను, నారాయణపురం గ్రామానికి చెందిన సాయిని హైమావతిని , కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్ రవిని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, ఖమ్మం పలు హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంటున్న పలువురిని పరామర్శించి, వారి ఆరోగ్యం పరిస్థితిని తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వరికొల్లి వంశీ, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

